జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 31 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# రైతు కంట కన్నీరు



## ఎంత కష్టం.. ఎంత నష్టం

- 'మొంథా' తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం
- 243 మండలాల్లో తీవ్ర పంటన నష్టం.. మిరప, పత్తి రైతులు నష్టపోయి కూడా ఆందోళన
- 22 రెండు జిల్లాల్లో మొంథా తుపానుతో భారీగా పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు అంచనా
- వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం
- తుపాను వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోలేదన్న ఆయన.. 120 పశువులు మృత్యువాత

**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్ లో మొంథా తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందకుండానే నాశనమయిపోయింది. 243 మండలాల్లో తీవ్ర పంటన నష్టం జరిగింది. చేతికి వచ్చిన పంట నేలవాలింది. అరటి, బత్తాయి వంటి తోటలు పూర్తిగా ఈదురుగాలులకు ధ్వంసమయ్యాయి. మిరప, పత్తి రైతులు నష్టపోయి కూడా ఆందోళన చెందుతున్నారు. కంది, అరటి, బొప్పాయి, వేరుశెనగ వంటి పంటలు భారీగా దెబ్బతిన్నాయి. 22 రెండు జిల్లాల్లో మొంథా తుపానుతో భారీగా పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ అన్ని జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా

- మిగతా3లో





## ముందస్తు చర్యలతో
# నష్టం తగ్గింది

- డిప్యూటీ సీఎం పవన్
- ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం
- ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపాం
- పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడి

**కృష్ణా**

జిల్లాలోని అవనిగడ్డ నియోజక వర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన కొనసాగుతోంది. పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్

- మిగతా3లో

# సమర్థ పాలనతో మొంథాపై విజయం

- తుఫాన్ సహాయక చర్యల్లో ప్రతిబింబించిన సీబీఎన్ మార్క్
- ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైమ్‌లో పర్యవేక్షణ, పరిష్కారం
- ఫైవ్ పాయింట్ ఫార్ములాతో పని చేసిన టీమ్ ఆంధ్రప్రదేశ్
- మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ వంటి అంశాలపై ఫోకస్
- రక్షణ-సహాయక చర్యల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీ వినియోగం
- ఐదు రోజుల పాటు రాత్రి పగలు పనిచేసిన అధికార యంత్రాంగం
- ప్రభుత్వ ముందస్తు చర్యలతో తగ్గిన ఆస్తి, ప్రాణ నష్టం



**అమరావతి**

మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ. మొంథా తుఫాను విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం అమలు చేసిన పంచసూత్ర ప్రణాళిక ఇదే. తుఫాను హెచ్చరికలు వచ్చిన నాటి నుంచి నిరంతరం పర్యవేక్షించడం, ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం, నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, వారికి పునరావాసం కల్పించడం, తుఫాను తగ్గాక సాధారణ పరిస్థితులు తీసుకురావడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. దీనికి పూర్తిస్థాయి సాంకేతికతను జోడించడం, క్షేత్రస్థాయిలో మంత్రులు, అధికారులు, ఉద్యోగులతో కూడిన బృందాలతో

- మిగతా3లో



# ఆర్జేడీ-కాంగ్రెస్ @ 5-కే సర్కార్

- "ఆర్జేడీ-కాంగ్రెస్ పాలనను ఐదు పదాల్లో చెప్పొచ్చు
- కట్టా (నాటు తుపాకీ), క్రూరతా (క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్ (అవినీతి)..
- ఆయుధం ఉన్నచోట క్రూరత్వం ఉంటుంది. ఆటవిక రాజ్యం వస్తుంది
- ఆర్జేడీ అధికారంలో ఉన్న సమయంలో షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారు



# పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా

- చైనాకు చెందిన మానవ సహిత అంతరిక్ష కేంద్రం కీలక ప్రకటన
- పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్న చైనా
- ఒకరిని పెలోడ్ స్పెషలిస్ట్‌గా స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణ మిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వెల్లడి



# కూటమి సర్కార్ రైతుల నడ్డి విరిచింది

- "పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది.
- దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి.
- నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి
- దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది.
- "మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది
- గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయంతో గట్టిగా పనిచేసేది
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం**

# ఆర్జేడీ-కాంగ్రెస్ @ 5-కే సర్కార్



ముజఫ్ఫర్‌పుర్: బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతోన్న వేళ ప్రచార వేడి పెరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం ముజఫ్ఫర్‌పుర్‌లోని ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్జేడీ-కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీలు ఎక్కడుంటే అక్కడ జంగిల్ రాజ్ వస్తుందని మోదీ దుయ్యబట్టారు.

"ఆర్జేడీ-కాంగ్రెస్ పాలనను ఐదు పదాల్లో చెప్పొచ్చు. కట్టా (నాటు తుపాకీ), క్రూరతా (క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్ (అవినీతి).. ఇవే ఆ పార్టీల పాలనా విధానాలు. ఆయుధం ఉన్నచోట క్రూరత్వం ఉంటుంది. ఆటవిక రాజ్యం వస్తుంది. ఆర్జేడీ అధికారంలో ఉన్న సమయంలో షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారు. వారి హయాంలో బిహార్‌లో 35వేల నుంచి 40వేల వరకు కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి" అని మోదీ మండిపడ్డారు.

**వారిది నూనె-నీటి బంధం..**

ఇక, మహాగఠ్‌బంధన్‌లో విభేదాల గురించి ప్రస్తావిస్తూ మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. "ఆర్జేడీ-కాంగ్రెస్ పార్టీలది నూనె-నీటి లాంటి బంధం. ఆ రెండూ ఎప్పటికీ కలవవు. బిహార్‌లో వారు కలిసి చేస్తున్న ర్యాలీలన్నీ ఓట్ల కోసం చేస్తున్న బూటకపు చర్యలే" అని ప్రధాని ఎద్దేవా చేశారు. తనను విమర్శించడం అంటే.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తమ జన్మహక్కులా భావిస్తున్నారని అన్నారు.

**ఛఠ్ పూజను డ్రామా అన్నారు..**

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన ఛఠ్ పూజను కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు అవమానించాయని మోదీ విమర్శించారు. ఓట్ల కోసం వారు ఎంతకైనా దిగజారుతారని మండిపడ్డారు. ఇలాంటి అవమానాన్ని బిహార్ తల్లులు ఎన్నటికీ మర్చిపోరని, అలాంటి వారిని క్షమించబోరని అన్నారు. ఇక, ఛఠ్ పూజకు యునెస్కో గుర్తింపు దక్కేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ ఈ సందర్భంగా తెలిపారు.

**బీహార్‌లో వేడెక్కిన రాజకీయం..**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అగ్రనేతల పర్యటనలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ నేడు ముజఫర్‌పూర్, ఛప్రాలలో రెండు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా ఎన్డీఏ కూటమి ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేయనున్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ బీహార్‌లో బీజేపీ-ఎన్డీఏ కూటమి సంపూర్ణ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "బీహార్‌లోని నా కుటుంబ సభ్యులే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం కోసం స్వయంగా బరిలోకి దిగారు. ఈ ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ ఉదయం 11 గంటలకు ముజఫర్‌పూర్‌లో, మధ్యాహ్నం 12:45 గంటలకు ఛప్రాలో ప్రజలతో సంభాషించే భాగ్యం నాకు కలుగుతుంది. రాష్ట్రంలోని నా సోదర సోదరీమణులు మరోసారి విజయ శంఖాన్ని పూరిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ముజఫర్‌పూర్‌లో జరిగిన మహాఘట్‌బంధన్ ఉమ్మడి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. "ఆయనకు (మోదీకి) కేవలం మీ ఓటు మాత్రమే కావాలి. ఓట్ల కోసం డ్రామా చేయమంటే చేస్తారు. మీరేమైనా చేయించగలరు. నరేంద్ర మోదీని డ్యాన్స్ చేయమన్నా చేస్తారు" అంటూ రాహుల్ విమర్శించారు. "వారు మీ ఓట్లను దొంగిలించే పనిలో ఉన్నారు. మహారాష్ట్ర, హర్యానాలలో ఎన్నికలను దొంగిలించారు. ఇప్పుడు బీహార్‌లోనూ అదే ప్రయత్నం చేస్తారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇదిలా ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా బుధవారం బేగుసరాయ్, సమస్తిపూర్, దర్భంగాలలో ఎన్డీఏ తరఫున ప్రచార ర్యాలీలు నిర్వహించారు. 2025 బీహార్ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటముల మధ్య నెలకొంది. ఎన్డీఏలో బీజేపీ, జేడీ(యూ), ఎల్‌జేపీ (రామ్ విలాస్) వంటి పార్టీలు ఉండగా, మహాఘట్‌బంధన్‌లో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు ఉన్నాయి. వీటికి తోడు ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ కూడా రాష్ట్రంలోని 243 స్థానాల్లో పోటీ చేస్తోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# జిన్‌పింగ్‌తో ట్రంప్ చర్చలు



చైనా అధినేత జీ జిన్‌పింగ్‌తో సమావేశం అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌ను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరుదేశాల అధినేతలు దక్షిణ కొరియా వేదికగా సమావేశమయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం ట్రంప్ మాట్లాడుతూ, జీ జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయని అన్నారు. ఫెంటనిల్ తయారీలో ఉపయోగించే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని విశ్వసిస్తున్నానని అన్నారు. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20 శాతం సుంకాలను 10 శాతానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. అదే సమయంలో అమెరికా సోయాబిన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైనట్లు అమెరికా అధ్యక్షుడు తెలిపారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని అన్నారు. ఏడాది పాటు ఎగుమతి చేసేలా ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు పదికి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం అంశంలో అమెరికాతో కలిసి పని చేసేందుకు చైనా అంగీకరించిందని అన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని ట్రంప్ తెలిపారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా వస్తారని అన్నారు.

అమెరికా-చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ ఇరు దేశాల అధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. దక్షిణ కొరియా వేదికగా వీరిద్దరూ గురువారం భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమైన వీరు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు.

**ఫెంటనిల్ టారిఫ్‌ల తగ్గింపు..**

"జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా జరిగింది. మా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని నేను విశ్వసిస్తున్నా. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నా. దీంతో బీజింగ్‌పై మొత్తం టారిఫ్‌లు 57శాతం నుంచి 47శాతానికి దిగి రానున్నాయి. ఇక, అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరింది" అని ట్రంప్ వెల్లడించారు.

**రేర్ ఎర్త్‌పై కుదిరిన డీల్..**

అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇకపై చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. ఈ ఖనిజాలను ఏడాది పాటు అగ్రరాజ్యానికి ఎగుమతి చేసేలా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అరుదైన ఖనిజాల కారణంగానే ఇటీవల ట్రంప్ చైనాపై 100శాతం సుంకాల హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. తాజా డీల్‌తో బీజింగ్‌కు ఊరట లభించినట్లయ్యింది. ఇక చైనాతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు.

**జిన్‌పింగ్‌కు 12/10..**

ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నా అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా అంగీకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని వెల్లడించారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా అమెరికాకు వస్తారని అన్నారు.

**ఎయిర్‌పోర్టులోనే ఎందుకు..?**

జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీకి దక్షిణకొరియాలోని బూసాన్ నగరంలో గల అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వేదికైంది. విమానాశ్రయంలో వీరిద్దరూ సమావేశమవడంపై కొంతమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, షెడ్యూల్ కారణాల వల్లే మీటింగ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వాస్తవానికి ట్రంప్ బుధవారమే దక్షిణకొరియా నుంచి వెళ్లిపోవాల్సింది. దానికంటే ముందు నిన్న సాయంత్రం జిన్‌పింగ్‌తో భేటీ అవ్వాలని అమెరికా అధ్యక్షుడు భావించారు. సమయాభావం కారణంగా సమావేశాన్ని గురువారం ఉదయానికి మార్చారు. చివరి నిమిషంలో నిర్ణయం తీసుకోవడంతో.. ఎయిర్‌పోర్టులోనే భేటీకి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం దక్షిణ కొరియా నుంచి ట్రంప్ వెళ్లిపోయారు.

# కోటి రూపాయల డిజిటల్ అరెస్ట్ స్కాం

## ఆగిన రిటైర్డ్ ఆఫీసర్ గుండె




ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఎంత అవగాహన కల్పించిన దేశంలో ఏదో ఒక మూల ఏదో ఒక మోసం నమోదవుతనూ ఉంది. తాజాగా ముంబై పోలీసులమని చెప్పి ఒక రిటైర్డ్ ఉద్యోగిని నిలువునా ముంచేశారు. జీవితంతం కష్టపడి సంపాదింఇ, పొదుపు చేసుకున్న సొమ్ము "డిజిటల్ అరెస్ట్" స్కాంలో పోవడంతో ఆయన గుండే ఆగిపోయింది. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ స్కామ్ స్టోరీ ఎలా మొదలైంది అంటే.. పూణేకు చెందిన 82 ఏళ్ల రిటైర్డ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారి, ఆయన 80 ఏళ్ల భార్యని సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేశారు. ఆగస్టు 16న ముంబై పోలీసులం, "ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్" అంటూ వచ్చిన ఒక ఫోన్ కాల్ వారి జీవితాన్ని అతలా కుతలం చేసింది. ఆగస్టు 16-సెప్టెంబర్ 17 మధ్య సాగిన ఆ స్కాంలో విదేశాల్లో స్థిరపడిన ముగ్గురు కుమార్తెలు మనీ లాండరింగ్ కేసులో ఇరుక్కున్నారంటూ భార్య భర్తల్లిద్దరినీ మోసగాళ్లు బెదిరించారు. ఒక ప్రైవేట్ ఎయిర్‌లైన్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన బ్యాంక్ ఖాతా , ఆధార్ కార్డ్ లింక్ అయ్యి ఉన్నాయంటూ మూడు రోజుల పాటు వారిని కదలకుండా, మెదలకుండా డిజిటల్ అరెస్ట్" చేసిన భయభ్రాంతులకు గురి చేశారు. ఫోన్ కెమెరాను స్విచ్ ఆన్‌లో ఉంచమని ఆదేశించారు. ఆ తరువాత సీబీఐ ఢిల్లీ ఆఫీసునుంచి %ఖ్రూా% అధికారిణిగా చెప్పుకుంటూ మరొకాల్ వచ్చింది. మనీలాండరింగ్ కేసులో చిక్కుకున్నారు కాబట్టి మిమ్మల్ని 'హోమ్ అరెస్ట్' లేదా 'జైలు అరెస్ట్'లో ఉంచుతామని చెప్పారు. అలా వారికి సంబంధించిన అన్ని బ్యాంక్ , ఆధార్ వివరాలను సేకరించి, ఐదు వేర్వేరు బ్యాంకు ఖాతాలకు డబ్బును బదిలీ చేయమని బలవంతం చేశారు. అలా ఈ దంపతుల పొదుపు మొత్తాన్ని, వారి కుమార్తెలు విదేశాల నుండి పంపిన డబ్బులు కలిపి మొత్తం రూ.1.19 కోట్లు కొట్టేశారు. ఇక అప్పటినుంచి కాల్స్ అకస్మాత్తుగా ఆగిపోవడంతో మోసపోయామని గ్రహించి, వారి కుమార్తెలలో ఒకరిని సంప్రదించారు, వారు నేరాన్ని పోలీసులకు నివేదించమని కోరడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పూణే సైబర్ పోలీసులకు చెందిన సీనియర్ ఇన్‌స్పెక్టర్ అందించిన వివరాల ప్రకారం "డిజిటల్ అరెస్ట్" స్కామ్‌లో తాము మోసపోయామని గ్రహించిన సదరు అధికారి అక్టోబర్ 22న ఆ షాక్‌లో, ఇంట్లో కుప్పకూలి పోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినా అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు ప్రకటించారు. దీనిపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జీవితాంతం పొదుపు చేసిన డబ్బును పోగొట్టుకోడం, స్కామర్ల వేధింపుల కారణంగా తన భర్త తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడని , అదే ఆయన ప్రాణాలు తీసిందని వాపోయింది.

**సైబర్ క్రైమ్ నిపుణులు హెచ్చరికలు**


ఫోన్ కాల్ ద్వారా ఎవరినీ "అరెస్టు" అనేది జరగదనే విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలి అంటున్నారు సైబర్ క్రైమ్ పరిశోధకులు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎపుడూ ఎవరికీ, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు షేర్ చేయవద్దని, ఈ వివరాలు లేదా డబ్బును డిమాండ్ చేసే హక్కు ఏ అధికారికీ లేదని స్పష్టం చేశారు. ఇలాంటి అనుమానాస్పద కాల్స్‌పట్ల భయపడకుండా, అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. మోసగాళ్ళు చిన్న నగరాల నుండి సిమ్ కార్డులు, %వూచీ% నెట్‌వర్క్‌లను ఉపయోగించి తమ గుర్తింపును దాచిపెడుతున్నారన్నారు.

### పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా



పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపేందుకు చైనా సన్నద్ధమవుతోంది. ఈ మేరకు చైనా మానవ సహిత అంతరిక్ష కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. తమ దేశ వ్యోమగాములతో కలిసి పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొంది. పాకిస్థాన్ అంతరిక్ష కేంద్రం ఎంపిక చేసిన ఇద్దరు వ్యోమగాములు చైనా వ్యోమగాములతో కలిసి శిక్షణ తీసుకుంటారని ప్రతినిధి జాంగ్ జింగ్బో తెలిపారు. వారిలో ఒకరిని పెలోడ్ స్పెషలిస్ట్‌గా స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణ మిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఆ మిషన్ సమయంలో పాక్ వ్యోమగామి శాస్త్రీయ ప్రయోగాలతో పాటు సాంకేతిక ప్రదర్శనలకు సంబంధించి చైనా వ్యోమగాములకు సహాయం అందిస్తారని ఆయన వివరించారు. 2030 నాటికి చంద్రుడిపైకి తమ వ్యోమగామిని దింపేందుకు సిద్ధంగా ఉన్నామని జింగ్బో పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వ్యోమగాముల బృందాన్ని త్వరలో ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

### రూటు మార్చారని బీమా నిలపకూడదు.. సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు



**ఇంటర్నెట్ డెస్క్:** పరిహారం చెల్లింపు విషయంలో బీమా కంపెనీలకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రూట్ పర్మిట్ ఉల్లంఘన వంటి సాంకేతిక కారణాలు చెప్పి బాధితుడికి పరిహారం నిరాకరించడం సరికాదని పేర్కొంది. ఓ ప్రమాదంలో బాధితుడి తప్పిదం లేదని.. అలాంటప్పుడు అతడికి పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అంతేకాదు సంబంధిత పరిహారాన్ని వాహన యజమాని నుంచి రికవరీ చేసుకోవచ్చని గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు సమర్థనీయమని పేర్కొంది. కర్ణాటకలో అక్టోబర్ 7, 2014లో వేగంగా వచ్చిన ఓ బస్సు బైక్‌ను ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో బైక్‌పై ఉన్న వ్యక్తి స్పాట్‌లోనే చనిపోయాడు. ఈ కేసులో బాధితుడికి వడ్డీతో కలిపి రూ.18.86లక్షల పరిహారం ఇవ్వాలని మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఈ పరిహారం సరిగ్గా లెక్కించలేదని పిటిషనర్, మరోవైపు ప్రమాదానికి కారణమైన వాహనం రూట్ పర్మిట్‌ను ఉల్లంఘించిందని బీమా కంపెనీ ఆరోపిస్తూ అక్కడి హైకోర్టును ఆశ్రయించాయి. విచారించిన హైకోర్టు బాధితుడికి పరిహారం చెల్లించాల్సిందేనని బీమా సంస్థకు స్పష్టం చేసింది. అయితే, దానిని వాహన యజమాని నుంచి రికవరీ చేసుకునేందుకు అనుమతిచ్చింది. దీనిని సవాలు చేస్తూ బీమా సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. మరోవైపు రికవరీకి వీలు కల్పించడాన్ని సవాలు చేస్తూ వాహన యాజమాని కూడా సుప్రీంకు వెళ్లారు. విచారించిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ రెండు అప్పీళ్లను తోసిపుచ్చింది. సాంకేతిక కారణాలు చెప్పి బాధితుడికి పరిహారం నిరాకరించడం సరికాదని, అది సహజ న్యాయ భావనకు విరుద్ధమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో బాధితుడికి పరిహారం చెల్లించాలని, దాన్ని యజమాని నుంచి రికవరీ చేసుకోవడం సమర్థనీయమేనని పేర్కొంది.

### శబరిమల అయ్యప్ప దర్శనం.. నవంబర్ 1 నుంచి ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభం



**పాతనంతిట్ట:** శబరిమల అయ్యప్పస్వామి దర్శనాలకు చెందిన ఆన్‌లైన్ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభంకానున్నది. ఈ ఏడాది కూడా భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం రానున్నారు. మండల పూజ సీజన్ నవంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది. డిసెంబర్ 27వ తేదీన ఆ సీజన్ ముగియనున్నది. అయితే దీని కోసం ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అయ్యప్ప స్వామి దర్శనం కోసం వర్చువల్ క్యూ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీన ప్రారంభించనున్నట్లు బోర్డు చెప్పింది. ప్రతి రోజు 70 వేల మంది భక్తులకు క్యూలైన్ టికెట్లను అమ్మనున్నారు. ఇక స్పాట్ బుకింగ్ కోసం 20 వేల టికెట్లను కేటాయించారు. మండల సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బోర్డు సమీక్షా సమావేశం నిర్వహించింది. పంబ వద్ద భారీ పందిరిని నిర్మించనున్నారు. ఒకేసారి పది వేల మంది భక్తులు సేద తీరే తరహాలో ఆ పందిరి నిర్మాణం ఉంటుంది. భక్తుల తాకిడిని తట్టుకునేందుకు సుమారు 50 లక్షల అరవణం ప్రసాదం బాటిళ్లు కూడా సిద్ధం చేస్తున్నారు. రెండు నెలల పూజల కోసం నవంబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు శబరిమల ఆలయాన్ని తెరవనున్నారు. డిసెంబర్ 27వ తేదీన మూసివేసి మళ్లీ డిసెంబర్ 30వ తేదీన మకర పూజల కోసం ఆలయాన్ని ఓపెన్ చేస్తారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 14వ తేదీ వరకు మకర మహోత్సవం ఉంటుంది. జనవరి 20వ తేదీన ఆ పూజలను ముగిస్తారు.

# సమర్థ పాలనతో మొంథాపై విజయం

-మొదటిపేజీ తరువాయి

సమర్థవంతంగా పని చేయించడంతో మొంథా తుఫాను వల్ల కలిగే నష్టాన్ని చాలా వరకు నివారించగలిగారు. ప్రకృతి విపత్తును నివారించే అవకాశం లేదు కాబట్టి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలనే లక్ష్యంతో టీమ్ ఆంధ్రప్రదేశ్ పని చేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించుకునే దిశగా ఐదు రోజుల పాటు రాత్రింబవళ్లు అధికార యంత్రాంగం పనిచేసింది. ఇదే ఇప్పుడు సత్ఫలితాలను ఇచ్చింది. మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రం మీద ఎక్కువగా ఉంటుందనే వాతావరణ హెచ్చరిక రాగానే సీఎం చంద్రబాబు అప్రమత్తమయ్యారు. తుఫాన్ కదలికలను నిరంతరం సమీక్షించడం, ఏయే ప్రాంతాల్లో ఎక్కువ తుఫాన్ ప్రభావం ఉండొచ్చనే విషయాలను తెలుసుకోవడం, ఆ దిశగా క్షేత్రస్థాయిలో ఉన్న వారిని అప్రమత్తం చేస్తూ మొంథా తుఫాన్ తీరాన్ని తాకినా ప్రజల జీవితాలను తాకకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంది ప్రభుత్వం. కొద్దిపాటి ప్రభావం ఉంటుందనుకున్న ప్రాంతాల్లోని వారిని కూడా పునరావాస శిబిరాలకు తరలించారు. లక్ష మందికి పైగా ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్షేత్ర స్థాయి నుంచి రియల్ టైంలో సమాచారాన్ని తీసుకోవడం, దాన్ని విశ్లేషించడం, వాటిని ఆయా విభాగాల బాధ్యులకు చేరవేసి, సమస్యను పరిష్కరించేలా చూడడం వంటి ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం సమర్థవంతంగా అమలు చేసింది. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు భరోసా ఇచ్చారు.

### అనుభవానికి సాంకేతికత తోడు

ఇక ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేలా ప్రభుత్వం ఈ విపత్తు కాలంలో పని చేసింది. శిశువుల నుంచి వృద్ధుల వరకు, అలాగే గర్భిణులను కూడా సంరక్షణ కేంద్రానికి తరలించింది. పశువుల ప్రాణాలను కూడా కాపాడేందుకు యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సమాయత్తం చేశారు. దీనికి టెక్నాలజీని జోడించారు. దీంట్లో భాగంగా ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు వరుసగా 1.1 కోట్ల సందేశాలు పంపారు. అలాగే సాంకేతికతను జోడించి గ్రామాల్లో మైక్ ద్వారా అనౌన్సుమెంట్ చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆర్టీజీ సెంటర్ నుంచే సెల్‌ఫోన్ ద్వారా ఆ మైక్ అనౌన్సుమెంటును ఆపరేట్ చేసే విధానాన్ని రూపొందించడమే కాకుండా.. ఒకవేళ సెల్‌ఫోన్ సిగ్నల్ లేకపోతే శాటిలైట్ ద్వారా ఆ వ్యవస్థ పని చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇలాంటి చర్యల వల్ల గతంతో పోల్చితే ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస శిబిరాలకు తీసుకురావడం సులువైంది. సహజంగా లంక గ్రామాల ప్రజలు తమ ఇళ్లను వదిలి రావడానికి ఇష్టపడరు. తుఫాన్లు వచ్చినా ఇళ్ల పైకప్పులపైకి ఎక్కుతారు. కానీ ప్రభుత్వం ముందుగానే అలెర్ట్ చేయడంతోపాటు క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా ఇంటింటికీ వెళ్లి వారికి నచ్చజెప్పి తుఫాన్ షెల్టర్లకు తీసుకొచ్చింది. దీంతో ప్రాణ నష్టానికి స్థానం లేకుండా చేయగలిగారు. ఇక టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని మరోసారి రుజువైంది. బాపట్ల జిల్లా పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని డ్రోన్ల ద్వారా గుర్తించి పోలీసులు, అధికారుల బృందం అతణ్ని రక్షించింది. అలాగే ప్రభుత్వం వద్ద ఉన్న అలెర్ట్ మెకానిజం ద్వారా త్వరగా స్పందించడం వల్లే బాపట్ల జిల్లాలోనే ఒక ప్రార్థనా మందిరానికి వెళ్లి చిక్కుకుపోయిన 15 మందిని రెస్క్యూ ఆపరేషన్ చేసి కాపాడారు. ఈ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించినా వారి ప్రాణాలు దక్కేవి కాదు. ఇక గర్భిణులు, దివ్యాంగుల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. టెక్నాలజీతో పాటు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా హ్యాండిల్ చేయాలనే అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న అనుభవం బాగా కలిసి వచ్చింది.

### లైవ్ ట్రాకింగ్, రియల్ టైం సొల్యూషన్స్

ఇక పంటలకు నష్టం వాటిల్లకుండా కూడా ప్రభుత్వం వీలైనంత మేరకు జాగ్రత్తలు తీసుకుంది. తుఫాను హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి కాల్వల్లో గుర్రపు డెక్క తొలగించే అంశాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ విధంగా చేయడం ద్వారా వీలైనంత మేర పంట నష్టం తగ్గించే ప్రయత్నం చేసింది ప్రభుత్వం. ఇక డ్రైనేజీలు కూడా క్లీనప్ చేయడంతో నగరాల్లో కూడా నీటి నిల్వ లేకుండా చూడడంలో అధికార యంత్రాంగం సక్సెస్ అయింది. ఇక తుఫాన్ గాలులకు చెట్లు పడిపోయినా, విద్యుత్ స్థంభాలు పడిపోయినా, వైర్లు తెగిపడినా వాటి కారణంగా ట్రాఫిక్ జామ్ కాకుండా, ప్రమాదాలు జరగకుండా వెంటనే వాటిని తొలగించడంతోపాటు విద్యుత్ వ్యవస్థను అతి తక్కువ సమయంలోనే పునరుద్ధరించారు. దీనికోసం అవసరమైన సామాగ్రి, వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకున్నారు. వేలకొద్దీ యంత్రాలను, వాహనాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకున్నారు. ఇక సహాయక చర్యల నిమిత్తం జేసీబీలను కూడా భారీ ఎత్తున సిద్ధం చేసుకుంది. వాటికి లైవ్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన మేరకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కలిగింది. గతంలో వర్షాలు వచ్చినా, వరదలు వచ్చినా బోట్లు కొట్టుకురావడం, బ్యారేజీల గేట్లకు బలంగా తాకడం వంటివి జరిగేవి. కానీ ఈసారి అలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంట్లో భాగంగానే నెల్లూరు జిల్లా కలెక్టర్ తనకు అందిన సమాచారంతో అప్రమత్తం కావడంతో భారీ బోటును చాకచక్యంగా ఒడ్డుకు చేర్చారు. లేకుంటే సంగం బ్యారేజీకి ఆ బోట్లు ఢీ కొట్టి ప్రమాదం ఏర్పడేది. ఇవన్నీ ముందు జాగ్రత్తలు తీసుకోవడం, అలెర్ట్ మెకానిజం ఉండడం వల్ల తప్పిన ప్రమాదాలే. ఇక కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా నిరంతరం పర్యవేక్షించడంతోపాటు గండ్లు పడితే వాటిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చేందుకు అవసరమైన ఇసుక బస్తాలను సిద్ధం చేశారు. అలాగే రాష్ట్ర సచివాలయంలో ఆర్టీజీ సెంటర్ ద్వారా వచ్చిన ఆదేశాలు గ్రామ సచివాలయ స్థాయిలో వెంటనే అమలు చేయగలిగేలా విజయవంతంగా ప్రభుత్వం పని చేసింది.

### త్వరితగతిన నష్టపరిహారం

పునరావాస శిబిరాలను ముందుగానే సిద్ధం చేశారు. ఎప్పుడు అవసరమైతే అప్పుడు సహాయ శిబిరాలను హడావుడిగా ఏర్పాటు చేసుకునే పరిస్థితికి స్వస్తి చెప్పాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వాతావరణ హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి పునరావాస శిబిరాలను సిద్ధం చేసుకోవాలని చెప్పడమే కాకుండా వాటిని అమల్లో పెట్టేలా చేశారు ముఖ్యమంత్రి. బాధితులకు ఆహారం, వసతి కల్పించడంతోపాటు కావాల్సిన మందులను కూడా పునరావాసంలో అందుబాటులో ఉంచారు. ఇలాంటి ఏర్పాట్లను సిద్ధం చేయడంతోపాటు పునరావాస కేంద్రాల్లోని పరిస్థితులను కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అలాగే వైద్య బృందాలను సిద్ధం చేశారు. బాధితులకు అందించే నిత్యావసర వస్తువులను, ఆర్థిక సాయాన్ని కూడా ముందుగానే ప్రభుత్వం సిద్ధం చేసుకుంది. ఇక పునరావాస శిబిరాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు తుఫాన్ వెలిశాక ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ఇక పంట నష్టం అంచనాలను కూడా త్వరితగతిన వేసి కేంద్రానికి వీలైనంత త్వరగా నివేదికలు సమర్పించే వరకు పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళికలతో ప్రభుత్వం వ్యవహరించింది.

# కూలిన బ్రహ్మంగారి ఇల్లు అరిష్టమా



**కడప :** ఏపీలో పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మొంథా తుపాను ప్రభావంతో పలుచోట్ల ఎడతెరిపి లేకుండా వానలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ జిల్లా కడపలోని బ్రహ్మంగారిమఠంలో కురిసిన వర్షానికి వీరబ్రహ్మేంద్రస్వామి నివాసం కూలిపోయింది. గత రెండు మూడు రోజులుగా ఇక్కడ వర్షం కురుస్తోంది. దీంతో ఈ నివాసం కూలిపోయింది. అయితే అధికారుల అలసత్యం కారణంగానే ఈ చారిత్రక స్థలానికి ఈ పరిస్థితి వచ్చిందని భక్తులు మండిపడుతున్నారు. వారసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శిస్తున్నారు.మొంథా తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నివాస గృహం కుప్పకూలింది. మొంథా తుపాను ప్రభావంతో గత కొన్ని రోజులుగా బ్రహ్మంగారిమఠంలో వర్షం పడుతోంది. ఎడతెరిపి లేకుండా వర్షం కురవటంతో వీరబ్రహ్మేంద్రస్వామి నివాసం కూలిపోయింది. అయితే ఈ ఘటనపై భక్తులు మండిపడుతున్నారు. కాలజ్ఞానకర్తగా వీరబ్రహ్మేంద్రస్వామి ప్రసిద్ధి చెందారు. ఎంతో మంది భక్తులు వీరబ్రహ్మేంద్రస్వామి సమాధిని దర్శించుకోవటానికి వస్తుంటారు. అలాగే నివాస గృహాన్ని సందర్శిస్తూ ఉంటారు.ఇంతటి చారిత్రక ప్రాశస్త్యం కలిగిన బ్రహ్మంగారి నివాస గృహాన్ని కాపాడాల్సిన అధికారులు.. ఆ విషయంలో అలసత్వం వహించారని భక్తులు మండిపడుతున్నారు.16 శతాబ్దం నాటి వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం పట్ల అధికారులు శ్రద్ధ చూపలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్నప్పుడు మరమ్మతులు చేయించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదంటున్నారు. ఈ విషయంలో బ్రహ్మంగారి వారసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. రూ.కోట్లు ఖర్చుపెట్టి బ్రహ్మంగారి మఠాన్ని అభివృద్ధి చేస్తున్నామంటున్న అధికారులు.. ఈ ఘటనకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నిస్తున్నారు.మరోవైపు బ్రహ్మంగారిమఠాన్ని సందర్శించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా పొరుగున ఉన్న కర్ణాటక నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారిమఠం అభివృద్ధి చేస్తామని అధికారులు చెప్తున్నారు. అయితే భక్తులకు మాత్రం కనీస వసతులు కల్పించడం లేదని ఇక్కడికి వచ్చే భక్తుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. తాజాగా వర్షం కారణంగా బ్రహ్మంగారి నివాస గృహం కూలిపోవటంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక కట్టడాన్ని కాపాడడంలో అధికారులు, వారసులు విఫలమయ్యారని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం కూలిపోవటంతో కొంతమంది భక్తులు అరిష్టమా అనే భయాందోళనకు కూడా గురౌతున్నారు.మరోవైపు బ్రహ్మంగారి మఠం నూతన అధిపతి నియామకం కోసం చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే వీరబ్రహ్మేంద్రస్వామివారి శిష్యులు, భక్తులతో పాటుగా పలువురు మఠాధిపతులు, స్వామిజీలతో దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మఠాధిపతిగా తమకు అవకాశం కల్పించాలని వేంకటాద్రి స్వామి, గోవింద స్వామి, భద్రయ్య స్వామి కోరారు. అలాగే తమ అర్హత పత్రాలను అధికారులకు అందించారు. ఆ తర్వాత భక్తులు, శిష్యులు, సమావేశానికి వచ్చిన ఇతర మఠాధిపతులు, స్వామిజీలు తమ అభిప్రాయాలు ఏమిటో రాతపూర్వకంగా అధికారులకు నివేదించారు. ఈ అభిప్రాయాలను పరిశీలించి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

# మారుతోన్న స్వరం



**నెల్లూరు :** ఏపీలోవైయస్సార్ కాంగ్రెస్ వాయిస్ మారుతోంది. తమకు తాము బలం పెంచుకొని గెలుస్తామన్న ధీమా ఉంటే పర్వాలేదు. కానీ కూటమి మధ్య విభేదాలు వస్తాయని.. సామాజిక వర్గాల లెక్కలు మారుతాయని.. అందుకే ఒంటరిగా పోటీ చేసే తాము గెలుస్తామని లెక్కలు వేసుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే ఇటువంటి లెక్కలు మూడుసార్లు వేసుకుంది ఆ పార్టీ. కానీ ఒక్కసారి మాత్రమే గెలిచింది. అయితే ఇప్పుడు అదే ఫార్ములా తో 2029లో సైతం గెలుస్తామన్న ధీమాతో ఉంది. కానీ అది ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా టిడిపి, జనసేన క్యాడర్ మధ్య గ్యాప్ పెరుగుతోందని వైసీపీ చెబుతోంది. ఆ గ్యాప్ తమకు లాభమని అంచనా వేస్తోంది. ప్రధానంగా ఈసారి కాపు సామాజిక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ అవుతుందని వైసిపి అంచనాగా ఉంది. అందుకే కాపు సామాజిక వర్గంలో ఆగ్రహం, ఆవేదన పెంచే పనిలో పడింది. నందమూరి బాలకృష్ణ వైసిపి హయాంలో చిత్ర పరిశ్రమకు ఎదురైన పరిణామాల గురించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తనదైన శైలిలో జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేశారు. అయితే చిరంజీవిని తెరపైకి తెచ్చి కాపు సామాజిక వర్గాన్ని, మెగా అభిమానుల ముసుగులో రాజకీయం చేయాలని చూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇంకోవైపు కందుకూరు లో ఓ హత్యను కాపు, కమ్మ సామాజిక వర్గ మధ్య జరిగిన ఆధిపత్య పోరుగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. కాపుల్లో ఒక రకమైన మార్పు కోసం ఈ ఘటనను సాకుగా చూపే సాహసం చేసింది. కానీ ఈ విషయంలో అనుకున్నంత సక్సెస్ కనిపించలేదు.టిడిపి, జనసేన, బిజెపి నాయకత్వం విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టత ఉంది. ఆ మూడు పార్టీలు మరో 15 ఏళ్ల పాటు కలిసి వెళ్తాయని వారు బాహటంగానే చెప్పుకొస్తున్నారు. ఏకంగా రాయలసీమ వచ్చి ప్రధాని నరేంద్ర మోడీ కీలక ప్రకటన చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీ చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తామని తేల్చి చెప్పారు. అందుకే ఇప్పుడు నాయకత్వంతో పని లేకుండా రెండు పార్టీల క్యాడర్ పై ఆశగా ఎదురుచూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎన్నికలు సమీపిస్తున్న కొలది ఆ రెండు పార్టీల క్యాడర్ మధ్య గ్యాప్ పెరుగుతుందని అంచనా వేస్తోంది. 2024 ఎన్నికలకు ముందు కూడా క్యాడర్లో ఇదేవిధంగా గ్యాప్ వస్తుందని అంచనా వేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ అటువంటిది ఏమీ లేకుండా పోయింది. రెండు పార్టీల మధ్య సమన్వయం సాగింది. టిడిపి తో జనసేన కలవడాన్ని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల అనుకూలమైన వాతావరణం ఉన్నవారు జనసేనను విడిచిపెట్టి వెళ్లిపోయారు. పవన్ కళ్యాణ్ కూడా స్పష్టమైన ప్రకటన చేశారు. టిడిపి తో కలయిక ఇష్టం లేనివారు బయటకు వెళ్ళిపోవచ్చు అని తేల్చి చెప్పారు. 2029 ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ఇదే విషయం చెబుతారు. కానీ ఎందుకో ప్రభుత్వ వైఫల్యాలపై కాకుండా.. ఆ రెండు పార్టీల క్యాడర్ మధ్య వచ్చే గ్యాప్ పై ఆశలు పెట్టుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.

## ముందస్తు చర్యలతో నష్టం తగ్గింది

-మొదటిపేజీ తరువాయి

కళ్యాణ్ మాట్లాడుతూ.. ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టి కి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## కూటమి సర్కార్ రైతుల నడ్డి విరిచింది

**తాడేపల్లి:** తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మోంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావంపై పార్టీ నేతలతో చర్చించారు. "పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది. దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి. నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి. దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది. ఉన్న సమాచారం ప్రకారం 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటిల్లింది. 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయి. పార్టీ పరంగా రైతులకు తోడుగా నిలబడాలి" అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. "మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయంతో గట్టిగా పనిచేసేది. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేది. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండేది. 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ఇవాళ ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మనం అండగా ఉండాలి. ..ఈ 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయి. ఎంతమందికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందింది, నష్టపోయిన రైతులను ఎంతమందిని ఆదుకున్నారు చూస్తే.. గుండుసున్నాయే కనిపిస్తుంది. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇ-క్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. మిర్చికి క్వింటాలుకు రూ.11,781కి కొనుగోలు చేస్తామన్నారు ఒక్క రూపాయికూడా రైతుకు ఇవ్వలేదు. పొగాకును కొనుగోలు చేస్తామ న్నారు దిక్కూ మొక్కూ లేదు. మామిడిని కిలో రూ.12లకు కొనుగోలు చేస్తామన్నారు. ఒక్క రైతుకూ మంచి చేయలేదు. తర్వాత హెక్టారుకు రూ.50వేలు ఇస్తామన్నారు. అదికూడా ఇచ్చిన పాపాన పోలేదు. .ఇ-క్రాప్ నీరుగార్చారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే పరిస్థితి లేదు. ఏ పంటకూ గిట్టుబాటు ధర ఇచ్చే పరిస్థితి లేదు. ఇవన్నీ మానవ తప్పిదాలు. మన హయాంలో మనమే ప్రభుత్వం తరపున ప్రీమియం కట్టి 54.55 లక్షల మంది రైతులకు రూ.7800 కోట్లు ఇన్సూరెన్స్ ఇప్పించగలిగాం. కాని ఇవాళ పరిస్థితి దారుణంగా ఉంది. ఈ ప్రభుత్వం రైతుల నడ్డి విరిచింది" అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు.

## రైతు కంట కన్నీరు...

-మొదటిపేజీ తరువాయి

అంచనా వేశారు... వరి సాగు చేసిన రైతులు పూర్తిగా నష్టపోయారు. భారీ వర్షాలకు, ఈదురుగాలులకు వరిపంట దెబ్బతినింది. డెల్టా ప్రాంతంలో సాగవుతున్న వరి నేలకొరిగింది. వరి ప్రస్తుతం కంకుల దశలో ఉంది. మరికొద్ది రోజుల్లో పంట చేతికి వస్తున్న దశలో భారీ వర్షం, గాలులకు పంట దెబ్బతినింది. మరో పదిహేను రోజుల్లో పంట చేతికి వస్తుందనుకుంటున్న దశలో నష్టం వాటిల్లినట్లు అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పంటపై ఆశలు వదులుకోనున్నారు. వేల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు ఇక కోలుకోలేని పరిస్థితి నెలకొంది. పంట నష్టాన్ని అంచనా వేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతుల నుంచి వివరాలను సేకరిస్తున్నారు. పెట్టుబడి వచ్చే అవకాశం కూడా కనిపించడం లేదు. . వర్షపు నీరు పొలాల్లోకి చేరడంతో పంట పూర్తిగా నాశనయినట్లేనని అన్నదాతలు విలపిస్తున్నారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. ఈదురుగాలులు కూడా బలంగా వీస్తాయని, గంటకు అరవై నుంచి డెబ్బయి కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశమున్నందును ఎవరూ వీలయినంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు కోరుతున్నారు. వాగులు, నదులు దాటే ప్రయత్నం ఎవరూ చేయవద్దని, అలాగే ప్రయాణాలు కూడా వీలయినంత మేరకు మానుకోవాలని సూచించింది.ఈదురుగాలులు వీస్తూ... మొంథా తుపాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు పడుతున్నాయి. గాలుల తీవ్రత కూడా పెరిగింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. తీరంలో అలలు ఎగసిపడుతున్నాయి. తుపాన్ ప్రభావంతో భారీగా ఈదురుగాలులు వీస్తున్నాయి. ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. తీర ప్రాంతాల్లో పలు చోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. తుపాన్‌గా బలహీనపడుతున్న మొంథా రానున్న ఆరు గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాకఖ తెలపింది. ఆంధ్రప్రదేశ్ లోని 12 జిల్లాలకు భారీ వర్ష సూచన చే?ంది. తొమ్మిది జిల్లాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచనచేసిదం?.9శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల వరకూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఎకరాకు ముప్పయి నుంచి నలభై వేల రూపాయలు నష్టం వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అరటి, కంది, బొప్పాయి, బత్తాయి వంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ లో అన్నదాతలు కోలుకోవడం కష్టమేనని అనిపిస్తుంది. ప్రభుత్వం పంట నష్టంపై అంచనాలు రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించింది. అయినా ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం వీరి నష్టాన్ని ఏమాత్రం పూడ్చలేదన్నది మాత్రం వాస్తవం.

## జగన్ తప్ప అంతా అన్ డ్యూటీ

**విజయవాడ :** ఎదుటి వారిపై విమర్శలు చేసే ముందు.. మనం ఎలా ఉన్నామో గ్రహించాలి. ఒక వేలితో చూపిస్తే.. పది వేళ్ళు మన వైపే చూపించే రోజులు ఇవి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది అదే పరిస్థితి. అమ్మ పెట్టదు.. తిననివ్వదు అన్నట్టు ఉంది ఆ పార్టీ దుస్థితి. తుఫాన్ తో ఏపీ అల్లాడిపోతోంది. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. తన వయస్సును లెక్కచేయకుండా ప్రజలను విపత్తు నుంచి కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇటువంటి సమయంలో ప్రభుత్వానికి అండగా నిలవకపోయినా పర్వాలేదు. కానీ నిందించే ప్రయత్నం మాత్రం చేయకూడదు. చంద్రబాబు ప్రచార యావతో ఇదంతా చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోంది. అయితే ఇప్పుడు ఆ ప్రచారమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా మారుతుంది.ఇంత జరుగుతుంటే మీ అధినేత ఎక్కడ అంటే మాత్రం సమాధానం కరువవుతోంది.ప్రస్తుతం ఏపీలో తుఫాను ముప్పు కొంతవరకు దాటినట్లు తెలుస్తోంది. ఒక్క సీఎం చంద్రబాబు కాదు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సైతం అదే పనిలో ఉన్నారు. మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు తమ స్థాయిలో కష్టపడుతున్నారు. సొంత జిల్లాలతో పాటు నియోజకవర్గాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఎలాంటి ఉపద్రవం ఎదురు ఎదురొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష హోదా కావాలని కోరుతున్న జగన్మోహన్ రెడ్డి కనిపించకపోవడం మాత్రం విమర్శలకు తావిస్తోంది.

## సంపాదకీయం

# నీటి సంక్షోభానికి ప్రత్యామ్నాయ మార్గాలు

ప్రపంచంలో మంచినీటి కొరత నానాటికీ తీవ్రమవుతున్నది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మంచినీటి లభ్యతను పెంచడం ఎలా అన్నది ప్రస్తుతం ప్రభుత్వాలు, విధానకర్తల ముందున్న ప్రధాన సమస్య. 95 శాతం ఉన్న ఉప్పునీటి సముద్ర జలాలను మంచినీటిగా మార్చే అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా మంచినీరు, ఆహార కొరతను తీర్చవచ్చని శాస్త్రజ్ఞులు అంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా లభించే జలాలతో 97.43 శాతం ఉప్పునీరు కాగా, మంచినీటి లభ్యత కేవలం 2.57 శాతం మాత్రమేనని గణాంకాలు ఘోషిస్తున్నాయి. ఈ స్వచ్ఛజలాలలో నదుల ద్వా రా లభించేది కేవలం 0.0002 శాతం మాత్రమే. ఈ పరిమిత నీటితోనే విశ్వవ్యాప్తంగా మానవులు, జంతువుల ఆకలిదప్పులు, పంటల సాగు అవసరాలు తీర్చవలసి వస్తోంది. అయితే ప్రస్తుతం 800 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 2050 నాటికి 1000 కోట్లు దాటుతుంది. పరిమితంగా ఉన్న మంచినీటి లభ్యతను పెంచకపోతే భవిష్యత్తులో జీవావళి తీవ్ర నీటికొరతను ఎదుర్కోవలసి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణంలో వస్తున్న పెనుమార్పులవల్ల దుర్భిక్షాలు, కరవులు ఏర్పడి నీటిలభ్యత తగ్గడం, దశాబ్దాల క్రితం నిర్మించిన భారీ జలాశయాలు ఒండ్రు మట్టి చేరడంవల్ల పూడికపెరిగి నిల్వ సామర్థ్యం తగ్గి ఆయకట్టు చివరి ప్రాంతాలకు నీరు చేరకపోవడం తెలిసిందే. భారీవర్షాలు, వరదలు వచ్చినపుడు నీరు నిల్వ చేసుకోలేని దుస్థితి వల్ల ఏటా వేల టిఎంసిలు వృథాగా ఉప్పు సముద్రాలలో కలసి పోవడం, అయినా రాష్ట్రాల మధ్య జలజగడాలు ఎడతెగకుండా కొనసాగడం, ఒక ప్రధాన ప్రాచీన పార్టీ నేతలు వాస్తవాలను గమనించకుండా 90% వాటా నీరు తమకే కావాలని కోరుతూ జాతీయ సమైక్యతకు చేటు తెస్తూ ఉండటం చూస్తున్నాం. నీటి సంక్షోభం ముంచుకొస్తున్నా ప్రత్యామ్నాయ మంచినీటి వనరుల కోసం జరుగుతున్న ప్రయత్నాలు ఏమంత ఆశాజనకంగా లేవు. రానున్న కాలంలో ఆహారం, మంచినీటి అవసరాలు మరింత పెరుగుతాయి. నీటికొరత ఉన్న ప్రాంతాలలో సేద్యానికి, మంచినీటికోసం అధికాధికంగా తోడటం వల్ల పెక్కు చోట్ల భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. లభ్యమయ్యే ఉపరితల నదీ జలాల కోసం వివిధ ప్రాంతాల మధ్య ఎడతెగని వివాదాలు, వైషమ్యాలను పెంచుతున్నాయి. ప్రపంచ జనాభాలో ఇప్పటికే సగం మంది నీటికొరతను ఎదుర్కొంటున్నట్లు యునిసెఫ్ పేర్కొన్నది. భారత్‌లో 60 కోట్లమంది (జనాభాలో 45%) నీటి కొరతను ఎదుర్కొంటున్నట్లు కేంద్ర విధాన నిర్ణాయక మండలి నీతిఆయోగ్ వెల్లడించింది. వచ్చే ఐదేళ్లలో నీటి అవసరాలు రెండింతలు పెరగనుండటం, మరోవైపు జలాశయాలలో పూడికపెరిగి నీటి నిల్వ సామర్థ్యం తగ్గి నీటికి కటకట ఏర్పడింది. ఉప్పునీటిలో లీటరుకు టిడిఎస్ స్థాయిలు వెయ్యి మి.గ్రా కంటే ఎక్కువగా ఉండటం వల్ల అవి తాగడానికి, సేద్యానికి, పారిశ్రామిక వినియోగానికి పనికి రావనే అభిప్రాయం ఉంది. అందువల్ల అన్ని అవసరాలకు మంచినీటినే వాడటం వల్ల గిరాకీ కంటే నీటి లభ్యత తక్కువగా ఉండటంవల్ల సమస్యలు ఏర్పడుతున్నాయి. నీటిసంక్షోభం తీవ్రమవుతున్నా నీటి పొదుపు, పరిమితంగా ఉన్న మంచినీటి పునఃపంపిణీ గురించే మాట్లాడుతున్నారే గానీ ప్రత్యామ్నాయాల గురించి పట్టించుకోవడం లేదు. ఉప్పునీటి నుండి క్షారాన్ని యొలగించి మంచినీటిగా మార్చడం, సేద్యానికి ఎలా వాడాలి అనే దానిపైనే పరిశోధనలు సాగుతున్నాయి. వాస్తవ మేమంటే ప్రపంచ నీటిలో 98% ఉప్పునీరే. అందువల్ల అత్యాధునిక శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వినియోగించి పెరుగుతున్న మానవాళి అవసరాలు తీర్చే రీతిలో ప్రపంచ దేశాలు క్షార జలాలను ఎలా మార్చాలి అనే ప్రధానాంశంగా పరిశోధనలు సాగిస్తే అది ఎంతో మేలు. రక్షణ బడ్జెట్లు, ఆయుధ పోటీలు పెంచి, లాభాలు దండుకుంటున్న సంపన్న దేశాలు మానవాళికి అత్యవసరమైన మంచినీటిపై దృష్టి సారించకపోవడం తగదు. భారీ జలాశయాలలో నీటినిల్వ, నీటి ఆదాకు మాత్రమే పరిష్కారాలను పరిమితం చేశారు. ఉప్పునీటిని శుద్ధి చేసి ఆహారోత్పత్తికి, మంచినీటి సరఫరా మెరుగుకు నిర్దిష్ట ప్రయత్నాలు లేవు. ఉప్పునీరు వాడకానికి పనికి రావనే నమ్మకాలు బలంగా ఉన్నా యుగయుగాలుగా మానవాళి అక్షార జలాలను వాడటం తెలిసిందే. 1900 పోషకాలతో లభించే సముద్ర ఉత్పత్తులు మానవ ఆహారంలో ప్రధాన భాగం. మన సాగరాలు, మహాసముద్రాలు ఎన్నో ఖాద్య యోగ్యమైన మొక్కలకు నెలవులు. వివిధ వర్ణాల, రకాల నాచు, ఆలగే గవ్వలరకాలు, తూర్పు, ఆగ్నేయాసియా, పసిఫిక్ తీరదేశాల్లో ఎక్కువగా వాడే సముద్ర ద్రాక్ష తదితర మొక్కలు ఆహారంగా ఎంతో ఉపయోగమవుతున్నాయి. ఆర్థిక దృక్కోణం నుండి చూస్తే మంచినీటితో సాగయ్యే ఎన్నో పంటలను కొన్ని ప్రక్రియలతో ఉప్పునీటితో సాగు చేసే వీలుం ఉంటుందని అంటున్నారు. క్షారాన్నీ తట్టుకుని పెరిగే తుమ్మ, జమ్మి తదితర సముద్ర మాన్లు మేలి కలపగా పనికొస్తాయని చెబుతున్నారు. హాలో ఫైట్స్ ప్రత్యామ్నాయంగా వస్తున్న పంటలు వంట నూనెల ఉత్పత్తికి, మొక్కజొన్న, చెరకు, పామాయిల్‌కు ప్రత్యామ్నాయంగా అక్కరకొస్తాయంటున్నారు. ఉప్పునీటితో పెరిగే పూవులు, ఉద్యాన పంటలు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడతాయని నిపుణుల అభిప్రాయం. క్షారాజలాన్ని మెరుగైనరీతిలో వాడితే పురోభివృద్ధి సాధ్యం కాగలదని భావన బలంగా ఉంది. ప్రపంచ జనాభాలో 38% మంది సముద్ర తీరానికి 100 కి.మీ దూరంలోనే నివసిస్తున్నందున (అంటార్కిటికా మినహా) తీరప్రాంతం 24 లక్షల కి.మీ మీరు ఉంటుంది. వాతావరణ పెనుమార్పు వల్ల సముద్రాలు చొచ్చుకువచ్చి తీర ప్రాంతాలను కలిపేసుకుంటున్నాయి. భారత ద్వీపకల్పం 11 వేల కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్ 972 కి.మీ సాగరతీరాన్ని కలిగి, లక్షలాది మంది కడలి పుత్రులకు జీవనోపాధి కల్పిస్తున్నాయి. వారికి మరింత మెరు గయిన జీవనోపాధుల కల్పనకు సాగరతీరాన్ని, జలాలను ఆహారోత్పత్తి, పంటల సాగు, తాగునీటి అవసరాలు తీర్చడానికి ఎలాంటి చర్యలు అవసరమో నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు సత్వర చర్యలు చేపట్టాలి. విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా కేంద్రాల శీతలీకరణకు రోజుకు కోటి 90 లక్షల లీటర్ల నీరు అవసరమని, సాగర జలాలను శుద్ధి చేసి వాడతారని చెబుతున్నారు. ఈ ఘనత కూటమి ప్రభుత్వానిదేనని సిఎం చంద్రబాబు, ఐటి మంత్రి లోకేష్ చెబుతున్నారు. సాగర జలాలను మెరుగైన రీతిలో వినియోగించడంపై ప్రజలకు అవగాహన కల్పించి, వారి జీవన ప్రమాణాలు పెంచడానికి మోడీ ప్రభుత్వ సహకారంతో ముందడుగు వేయాలి.

# టెట్ అర్హత సాధిస్తేనే.. ఉపాధ్యాయులా?



భారతదేశంలోని 6 నుండి 14 సంవత్సరాలు గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడమే లక్ష్యంగా ఉచిత విద్యా నిర్బంధ హక్కు చట్టం- 2009 ఆగస్టు 4న రూపొందించింది భారత పార్లమెంటు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ లో ఉంది. ఈ చట్టం 2010 ఏప్రిల్ 1న అమల్లోకి వచ్చింది. దీంతో విద్యను ప్రతి విద్యార్థికి ప్రాథమిక హక్కు గా అందించే 135 దేశాలలో భారతదేశం ఒకటిగా మారింది. ఈ చట్టంలో భాగంగానే 2011లో కేంద్రం టెట్‌ను ప్రవేశ పెట్టింది. ఇప్పుడు ఈ పరీక్షే ఉపాధ్యాయులకు గుదిబండగా మారింది. ఈ చట్టం ప్రకారం టీచర్‌గా పని చేయాలంటే టెట్ కూడా క్వాలిఫై అవ్వాలని చట్టం చేశారు. ఇక అప్పటినుండి బీఈడీ, టీటీసీ పూర్తి చేసిన వారందరూ టెట్ రాస్తున్నారు. మరి ఇప్పుడెందుకు టెట్ గోల? అంటే సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పు ప్రకారం, ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీస్ ఉన్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష తప్పనిసరి చేస్తూ.. అలాగే సర్వీస్‌తో సంబంధం లేకుండా ప్రమోషన్ పొందాలంటే.. టెట్ పాస్ అవడం తప్పనిసరి చేస్తూ తీర్పునివ్వడంతో ఉపాధ్యాయుల్లో టెన్షన్ నెలకొంది. సుప్రీం తీర్పు ప్రకారం, ఉపాధ్యాయులు రెండేళ్లలోపు టెట్ ఉత్తీర్ణులు కావాలని లేదా తప్పనిసరి పదవీ విరమణ ఎదుర్కోవాలని షరతు పెట్టింది. ఆ మేరకు రాష్ట్రాలు ఇప్పుడు ఈ విధానాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకుం టున్నాయి. దీనికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో నాలు గు రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్లు వేసి పోరాడుతుంటే 'ఊరంతా ఒకదారైతే ఉలిపి కట్టెదొక దారన్నట్లు' ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు ఆరడుగులు ముందుకేసి ఇందుకు నోటిఫి కేషన్‌ను విడుదల చేశాయి.. ఈ ప్రభుత్వాలకు ఇంత ఉత్సాహం ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలులో, 32 వేల బకాయిల చెల్లింపులో, పీఆర్సీ కమిటీ నియామకంలో, ఖాళీగా ఉన్న పోస్టుల్లో మరో డీఎస్సీ వేయడం వంటి సమస్యల పరిష్కారంలో ఎందుకు చూపలేక పోతున్నారు? దున్నపోతు ఈనిందంటే గాట్లో కట్టేసే ధృతరాష్ట్ర సంస్కృతి అమలుకు ఉత్సాహమెందుకు? ఊపిరి సలపని విధులతో అల్లాడుతున్న ఉపాధ్యాయ వర్గంపై ఒత్తిడి పెంచడం అవసరమా?

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టెట్ పాస్ కాకపోతే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఉద్యోగం నుండి తొలగించాలి. అయితే ఇలా ఎంత మందిని తొలగిస్తారు? పాతిక, ముప్పై సంవత్సరాల సర్వీస్ కలిగిన వేలాది మంది గురువులకు ఇంతటి అగ్ని పరీక్షలు అవసరమా? విద్యా చట్టం ప్రకారం ఎస్ఈఆర్టీలోని అన్ని ప్రతిపాదనలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు అమలు చేశాయా? ప్రైవేట్ విద్యాసంస్థలు 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాయా? ముందుగా ప్రభుత్వా లు టెట్‌కు అర్హత సాధిస్తేనే పరిపూర్ణమైన ఉపాధ్యాయులనే ఛాందస భావన నుండి బయటకు రావాలి. కాదు అదే సమంజసమని పాలకులు భావిస్తే.. ఇప్పటివరకు ఆయా ఉపాధ్యాయుల వద్ద విద్యను అభ్యసించిన లక్షలాది పౌరులు, వివిధ ఉద్యోగాలు చేస్తున్న వారికీ ఆయా స్థాయిల్లో పరీక్షలు అవసరమే కదా! ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల పరిస్థితి కూడా ఇదే! ఉపాధ్యాయ వర్గాన్ని త్రిశంకు స్వర్గంలోకి నెట్టే ఈ దుందుడుకు అపరిపక్వ విధానాలకు స్వస్తి పలకక పోతే వ్యవస్థ నిర్వీర్యమై ప్రజల్లో ఒక శాశ్వత అనుమానం పాదుకునే ప్రమాదం వుంది. నిజానికి ఉపాధ్యాయ వృత్తిలోకి రావడమంటే అంత సాదా సీదా వ్యవహారం కాదు. ప్రతి దశలోనూ జల్లెడ పట్టిన తర్వాతనే ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశించగలుగుతున్నాడనే నగ్న సత్యాన్ని ఎన్సీటీఈ, సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోవాలి. ఈ ఉపాధ్యాయులు గా నియామకం కావడానికి టీటీసీ, బీఈడీ కోర్సులు పూర్తి చేసి వేలాది మందితో పోటీపడి డీఎస్సీలో మెరిట్ సాధిస్తేనే ఉద్యోగంలోకి రాగలగుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై అన్ని వర్గాలు స్పృహతో ఆలోచించాలి. వీలైనంత త్వరగా ఈ సమస్యని పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలపై వుంది. రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలూ తగిన చొరవ తీసుకోవాలి. ఎందుకంటే విద్యారంగం కేంద్ర ప్రభుత్వ గుప్త ఆస్తి కాదు. లేని పక్షంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉభయ లూ నష్టపోయే ప్రమాదం ఉంది. ఎన్ని తీర్పులున్నా, ఎంత ఒత్తిడి వున్నా ఉపాధ్యాయులు అధైర్యపడొద్దు. ఉద్యోగాన్ని ఒక్క సెంటీ మీటర్ కూడా కదిలించే శక్తి ఎవరికీ లేదు. ఏ న్యాయస్థానం ఈ మీమాంసలు లేవనెత్తిందో అదే న్యాయ స్థానంలో మన వాణిని వినిపిద్దాం! ఎందరినో ఎన్నో పరీక్షలలో గట్టెక్కించిన మేధావిలోకం ఈ చిన్న సమస్యకే అదిరిపోయి మానసిక ఒత్తిడికి గురి కావద్దు. అనవసర అందోళనకు గురికావద్దు. జీవితమంటే ఉద్యోగం మాత్రమే కాదు. మీకూ కుటుంబాలున్నాయి. మీ మీద ఆధారపడిన వారున్నారు. బాధ్యతలున్నాయి. ఏ సమస్యనైనా సమిష్టిగా ధైర్యంగా ఎదుర్కొందాం. టెట్ అర్హత పొంది ఉన్నవారికి, లేని వారికీ, మినహాయింపు పొంది ఉన్నవారికి ఇది వేర్వేరు సమస్య కాదు. అందరిదీ. అందరం కలిసి పోరాడదాం అంతిమ విజయం మనదే!

# వేద భారతావనిలో ప్రముఖుడు

యాజ్ఞవల్క్య మహర్షి ప్రాచీన వేద భారతావనిలో ప్రముఖుడు. ఉపనిషత్తుల్లో ముఖ్యంగా కనిపించే యాజ్ఞ వల్క్యుడు శతపథ బ్రాహ్మణం (బృహదారణ్య కోపనిషత్తు సహా), యాజ్ఞవల్క్య సంహిత, యాజ్ఞవల్క్య స్మృతి రచించాడు. పూర్వం కురుపాంచాల దేశంలో గంగానదీ తీరాన చమత్కార పురం అనే నగరంలో ఉండే యజ్ఞవల్క్యుడు అనే మహర్షి, ఆయన భార్య సునందలకు జన్మించినవాడే యాజ్ఞ వల్క్యుడు. యాజ్ఞవల్క్యుడు భాష్కలుడి దగ్గర రుగ్వేదాన్ని, జైమిని మహర్షి దగ్గర సామవేదాన్ని, అరుణి దగ్గర అధర్వణ వేదాన్ని నేర్చుకున్నాడు. వైశంపాయన మహర్షి దగ్గర యజుర్వేదాన్ని నేర్చుకున్నాడు. అయితే యాజ్ఞవల్క్యుడికి అహంకారం, విద్యామదం లాంటివి కలిగాయి. ఆ విషయాన్ని గురువు గ్రహించాడు. యాజ్ఞవల్క్యుడిలో నానాటికీ విద్యామదం అధికం అయింది. అది ఆత్మాభిమానమని యాజ్ఞవల్క్యుడు అనుకున్నాడు. ఓ రోజున వైశంపాయనుడు తన మేనల్లుడు అధర్మమార్గంలో సంచరిస్తున్నాడని తెలుసుకొని కోపం పట్టలేక కాలితో అతడిని తన్నాడు. బ్రాహ్మణుడిని కాలితో తన్నటం బ్రహ్మహత్యతో సమానమని ధర్మశాస్త్రాలు చెప్పిన విషయాన్ని వైశంపాయనుడు కోపం చల్లారిన తర్వాత గుర్తుకు తెచ్చుకున్నాడు. ఇక ఆ పాపాన్ని ఎవరు పోగొడతారా అని మదన పడసాగాడు. ఆ విషయాన్ని గమనించిన యాజ్ఞవల్క్యుడు గురువు దగ్గరగా వెళ్ళి ఆ పాపాన్ని పోగొట్టడం తనవల్ల తప్ప మరెవరివల్లా కాదని గర్వంగా అన్నాడు. తనపాపం పోవటం అటుంచి అంతటి కష్టకాలంలోను శిష్యుడు అంత గర్వంగా మాట్లాడటం గురువుకు కోపం తెప్పించింది. ఇక తాను ఎలాంటి విద్యలు అతడికి నేర్పబోనని, అప్పటిదాకా నేర్పిన వాటి నన్నింటినీ కక్కి (ఏవీ గుర్తుంచు కోకుండా మరిచిపోయి) వెళ్ళిపొమ్మని అన్నాడు. గురు ద్రోహానికి అదే తగిన శిక్ష అని అన్నాడు. అయితే అప్పటికి యాజ్ఞవల్క్యుడు తాను ఆత్మాభిమానం పేరున గర్వభావాన్ని కలిగివున్నానని తెలుసు కొన్నాడు. క్షమించమని గురువును వేడుకొన్నా లాభం లేకపోయింది. అయితే తనవంతు బాధ్యతగా యాజ్ఞవల్క్యుడు తన తపోబలంతో గురువుకు సంక్రమించిన బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టి తాను నేర్చుకొన్న వేదాలను అక్కడే రక్తరూపంలో కక్కి వెళ్ళి పోయాడు. అయితే ఎంతో విచిత్రంగా యాజ్ఞవల్క్యుడు విసర్జించినదాన్ని కొన్ని తిత్తిరి పక్షులు గ్రహించి, అవి తిరిగి ఆ వేదసారాన్ని పలికిన పలుకులే తైత్తిరీయోపనిషత్తుగా ప్రసిద్ధికెక్కాయి. గురువు దగ్గర నేర్చుకున్నదంతా అక్కడే వదిలివేసిన యాజ్ఞ వల్క్యుడు ఆత్మస్థైర్యంతో సూర్య భగవానుడిని ఆరాధించి ఆయన కరుణకు పాత్రుడై శుక్ల యజు ర్వేదాన్ని నేర్చుకున్నాడు. తర్వాత సరస్వతీదేవిని ఉపాసించి సమస్త విద్యలూ అభ్యసించాడు. ఉత్తమోత్తమ విద్యాధిపతిగా యాజ్ఞవల్క్యుడు పేరుతెచ్చు కున్నాడు. కణ్వుడు లాంటి ఉత్తమ శిష్యులు ఆయనదగ్గర శిక్షణ పొందాడు. ఒకసారి జనకుడు యాగం చేస్తూ మహర్షులందరినీ ఆహ్వానించాడు. యాజ్ఞవల్క్యుడికి ఆహ్వానం వెళ్ళింది. అలా మహర్షు లందరూ రాగానే జనకుడు మీలో ఎవరు గొప్ప విద్యా వంతులైతే వారొచ్చి ఇక్కడున్న ధనరాశులను తీసుకు వెళ్ళవచ్చు అని అన్నాడు. రుషు లంతా ఒకరిముఖాలు ఒకరు చూసుకొని తామందుకు అర్హులం కామను కొంటూ ఊరకనే కూర్చున్నారు. యాజ్ఞవల్క్యుడు మాత్రం లేచి తన శిష్యులను పిలిచి ఆ ధనరాశులను తన ఇంటికి తీసుకు వెళ్ళమని ఆజ్ఞాపించాడు. యాజ్ఞవల్క్యుడి ధైర్యాన్ని చూసిన తర్వాత అతడితో శాస్త్ర విషయాల్లో పోటీకి దిగి యాజ్ఞ వల్క్యుడిని అనర్హుడిగా నిరూ పించేందుకు చేసిన ప్రయత్నం ఫలించక పోవడంతో జనకుడు ఆ రుషిని గొప్పగా పూజించి సత్కరించాడు. జనకునికి ఆయన అనేక ఆధ్యాత్మిక విషయాలను వివరించి చెప్పాడు. ఓ రోజున విశ్వావసుడు అనే గంధర్వుడు యాజ్ఞవల్క్యుడి వద్దకు వచ్చి, తత్త్వాన్ని ఉపదేశించమని కోరి ఎంతో నేర్చుకొని యాజ్ఞవల్క్య డంతటి గొప్పవాడు మరొకడు లేడని ఆ మహర్షికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి వెళ్ళి పోయాడు. అనంతరకాలంలో ఆ రుషి గృహస్థాశ్రమాన్ని స్వీకరించాడు. ఆ రోజుల్లో కతుడు అనే ఒక రుషి ఉండేవాడు. ఆయనకు కాత్యాయని అనే పేరున్న కూతురుండేది. ఆమెను యాజ్ఞవల్క్యుడి కిచ్చి పెళ్ళిచేశారు పెద్దలు. అయితే మిత్రుడు అనే పేరున్న ఒక బ్రాహ్మణుడి కుమార్తె, పండితురాలైన గార్గి అనే ఆమె శిష్యురాలు అయిన మైత్రేయి యాజ్ఞవల్క్యుడిని వివాహ మాడాలని పట్టుబట్టింది. అప్పటికే అతడికి కాత్యాయనితో వివాహం కావటంతో పెద్దలకు ఏంచేయాలో అర్థంకాలేదు. గార్గి ఈ సమస్యకు సమాధానాన్ని వెతికింది. మైత్రేయిని కాత్యాయనికి పరిచయంచేసి ఆ ఇద్దరూ ఎంతో స్నేహంగా ఉండేలా చేసింది. కాత్యాయని, మైత్రేయి ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. అప్పుడు గార్గి అసలు విషయాన్ని కాత్యాయనికి చెప్పింది. కాత్యాయని కూడా మైత్రేయి కోరికను మన్నించి యాజ్ఞ వల్క్యుడితో వివాహాన్ని జరిపించింది. అలా యాజ్ఞ వల్క్యుడికి ఇద్దరు భార్యల య్యారు. రుషులంతా యాజ్ఞ వల్క్యుడి లోని విద్యా వైభవాన్ని, యోగ ప్రాభవాన్ని గుర్తించి మాఘశుద్ధ పూర్ణిమ నాడు యోగీంద్ర పట్టాభిషేకం చేశారు. అతను బుషులకు తెలియజేసిన విషయాలే యోగశాస్త్రమని యోగ యాజ్ఞవల్క్య మనీ ప్రసిద్ధికెక్కాయి. యాజ్ఞవల్క్యుడు భార్యలకు తత్వమునుపదేశించి సన్యసిం చాడు. ఆయన పేర ఒక స్మృతి ఉంది.

# పొదుపు.. దేశ ఆర్థిక భద్రతకు పునాది!

ప్రజలు తమ ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి, భవిష్యత్తు ఖర్చులకు సిద్ధం కావడానికి, ఆర్థిక ఒత్తిడిని తగ్గించుకోడానికి డబ్బు ఆదా చేయడం ఒక ముఖ్యమైన అడుగు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ప్రజలు తమ పొదుపు డబ్బును తమ ఇంట్లో ఉంచడం లాంటివి చేస్తుంటారు. కానీ అదే పొదుపును ఇతర మార్గాలలో చేస్తే.. ఆ చేసిన పొదుపుకు ఆదాయం సమకూరడంతో పాటు దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందుతారు. దీనిపై అందరినీ చైతన్యపరిచేలా అవగాహన పెంచే ఉద్దేశ్యంతో ప్రపంచ వ్యాప్తంగా పొదుపు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇది వ్యక్తులకే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరం చేయడానికి ప్రోత్సహిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రపంచ పొదుపు దినోత్స వాన్ని జరుపుకుంటే భారత్ మాత్రం అక్టోబర్ 30న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటుంది. (కారణం ఇందిరా గాంధీ అక్టోబర్ 31వ తేదీన హత్యకు గురైన రోజు) 'పొదుపు' అంటే వనరులన్నింటినీ ఒకేసారి ఖాళీ చేయకుండా తెలివిగా అవసరాలకు తగ్గట్టుగా జాగ్రత్తగా ఉపయోగించడం. ఆదాయ అభివృద్ధి గణనీయంగా పెంచుకోవడం అందువల్ల, బ్యాంకులు, ఇతర వాణిజ్య వ్యాపారాలు పొదుపు పెట్టుబడి సంస్కృతిని ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. స్థిరమైన జీవితాన్ని పొందాలన్నా, వారసత్వాల భవిష్యత్తుకు స్థిరమైన ఉజ్వల భవిష్యత్తును అందించాలన్నా ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలి, కచ్చితమైన రాబడులకోసం పొదుపు సూత్రాలను పాటించాలి. డబ్బు నిర్వహణ లోపిస్తే జీవిత చరమాంకంలో బతుకు దుర్లభంగా మారుతుంది. ఈ పొదుపు అనేది మనుషులదే కాదు దేశానికి కూడా చాలా అవసరం. ప్రభుత్వాలు, ప్రజలకు అనవసరమైన ఉచితాలు ఇవ్వకుండా వైద్యం, విద్యను ఉచితంగా ఇవ్వగలిగితే ప్రజలు సంపాదించానికి, పొదుపు చేసుకోవడానికి ఆసక్తి చూపుతారు. ఉచితాలు అందించే ఏ ప్రభుత్వమైనా, దేశమైనా ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేయడమే అవుతుంది. ప్రజలకు పొదుపు చేయడం అలవాటు చేసి, బతకడం నేర్పిస్తే ఏ దేశమైనా శక్తివంతమైన దేశంగా మారుతుంది. ప్రజలు భద్రతతో ఉన్నారంటే దేశం పటిష్టమైన స్థానంలో ఉంటుంది. పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత.

# ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఆబుబకర్ మృతి ముస్లిం మైనార్టీలకు తీరని లోటు

**బద్వేల్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణం ఆవాజ్ కార్యాలయం నందు గురువారం ఉదయం 11 గంటలకు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబుబకర్ చిత్రపటానికి సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ సందర్భంగ ఆవాజ్ కమిటీ కడప జిల్లా అధ్యక్షులు పి, చాంద్ బాషా ,బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్,అబ్దుల్ సత్తార్ ,ఎస్,అన్వర్ భాష లు మాట్లాడుతూ.. మంగళవారం సాయంత్రం 6 గంటలకు తుఫాన్ కారణంగా విద్యుత్ షాక్ కి గురై అబుబకర్ మరణించారన్నారు అబుబకర్ కర్నూలు ఉభయ జిల్లా గా ఉన్నప్పుడు నుండి ఆవాజ్ కమిటీ నాయకునిగా పనిచేస్తూ ముస్లిం ప్రజల హక్కుల కొరకు ముస్లింలకు పేదవారికి ఆర్థికంగా అన్ని విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ ముస్లిం లు ఐక్యతగా ఉండాలని నిరంతరం కృషి చేసేవారన్నారు ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ ఫోరం ఆవాజ్ కమిటీని కర్నూల్ నంద్యాల జిల్లాలో ఆనాడు అభివృద్ధికి కృషి చేశి అనేక ఆటుపోట్లను తట్టుకొని నందికొట్కూరు నుండి కర్నూలు జిల్లా కేంద్రానికి వెళ్లి జిల్లా కేంద్రంలో ఉంటూ ఆవాజ్ ఉద్యమాలు నిర్వహించి అంచెలంచలుగా అభివృద్ధి చెందుతూ రాష్ట్ర నాయకుడయ్యారన్నారు ఆ తర్వాత రెండు జిల్లాలు ఏర్పడినప్పుడు




నంద్యాల జిల్లా అధ్యక్షులుగా నంద్యాల జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు, గుంటూరు నందు ఆవాజ్ రాష్ట్ర మహాసభల్లో ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగినది పేద ముస్లింల కొరకు మధ్యతరగతి అన్ని వర్గాల ముస్లిం ప్రజల హక్కుల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ముస్లిం వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు అటువంటి నాయకుడు తుఫాను వలన విద్యుత్ షాక్ తో చనిపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సాయం అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు , ఆయన మృతి సంతాపం తెలియజేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు కే బి.రసూల్ .ఖాజా గౌస్ ,మహమ్మద్ అలీ ,భాష , మాబు, అన్వర్ ,తదితరులు పాల్గొన్నారు.

# సి పి బ్రౌన్ గ్రంథాలయానికి రానున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాటు పూర్తి చేయండి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**అక్టోబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** నవంబర్ 2 తేదీ ఉదయం 9-30 గం. బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. నవంబర్ 2 తేదీ జరిగే బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సి పి బ్రౌన్ గ్రంథాలయానికి రానున్న నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అధికారిక ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకొని మాట్లాడుతూ..మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని అధికారులను. ఆదేశించారు. జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో సి పి బ్రౌన్ ప్రాంగణం నందు నిర్వహించనున్న గ్రంథాలయ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన నవంబర్ రెండో తేదీన పాల్గొంటారని తెలిపారు. ప్రధానంగా స్వాగత ఏర్పాట్లు, కాన్వాయ్, బస ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. అలాగే కాన్వాయ్ లో కచ్చితంగా 108 వాహనం,మెడికల్ సిబ్బంది ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయన బసచేస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మెడికల్ టీం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. శానిటేషన్ సంబంధిత అంశాలను పర్యవేక్షించాలని కడప మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ ప్రకారం వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఆర్టీవోను ఆదేశించారు. సాధారణ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే



అధికారులందరూ జానమద్ది సాహితీ పీఠం వారితో సమన్వయం చేసుకుంటూ, ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవో జాన్ ఐర్విన్,కడప కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,డీఎస్పీ వెంకటేశ్వర్లు,జిల్లా సమాచార శాఖ అధికారి పద్మజ,ఇతర శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# రేకులకుంట ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రజల్లో హర్షం

**అక్టోబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, బ్రహ్మంగారిమఠం మండలంలోని రేకులకుంట ఎస్సీ కాలనీలో ఈరోజు నూతన విద్యుత్ స్తంభాలు, కేబుల్ వైర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా పాత స్తంభాలు, పాడైపోయిన తీగల కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ సమస్యను టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, మండల మాజీ ఎంపీపీ మాలెపాటి సుబ్బారావు, మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, గమనించి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యలపై తక్షణ స్పందన చూపిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, విద్యుత్ శాఖ అధికారులు వేగంగా చర్యలు తీసుకొని కాలనీలో కొత్త స్తంభాలు, వైర్లు అమర్చారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించిందని, ఎమ్మెల్యే కి, టిడిపి




నాయకత్వానికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. రేకులకుంట ప్రజల సమస్యను పరిష్కరించడంలో స్థానిక నాయకత్వం చూపిన చురుకుదనం ఇప్పుడు ప్రాంతంలో ప్రశంసనీయంగా మారింది. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు మధు, రాజరత్నం, దాసు, సభాపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ అందక పేద ప్రజల అవస్థలు

**అక్టోబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఉచిత చికిత్సలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆస్పత్రుల యాజమాన్యాలు ధర్నాలు చేస్తున్నాయి. బిల్లులు ఇస్తేనే వైద్యం చేస్తామంటున్నాయి. ప్రభుత్వం చర్చలకు పిలించిందని ఓ సారి హడావుడి చేసే ప్రయత్నం చేశారు ఆస్పత్రుల యాజమాన్యాలు. మేము చర్చలకే పిలవలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎందుకు ఇంత కఠినంగా వ్యవహరిస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాని విషయం. ఇబ్బంది పడుతున్న పేద రోగులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాని ఆపరేషన్లు, చికిత్సలు ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అందుబాటులో ఉంటాయి. పేదలు చేయించుకుంటూ ఉంటారు. కానీ ఇప్పుడు అన్నీ ఆగిపోయాయి. చాలా మంది చికిత్సను వాయిదా వేసుకుంటున్నారు. లేదా సొంత డబ్బులతో చికిత్స చేయించుకుంటున్నారు. కొంత మంది ప్రభుత్వ ఆస్పత్రులకే వెళ్తున్నారు. ఎలా చూసినా పేద రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కానీ ప్రభుత్వం ఆస్పత్రులతో చర్చలకు ముందుకు రావడం లేదు. త్వరలో హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్స్ తెస్తున్న ప్రభుత్వం ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను తీసుకువస్తోంది. 5 కోట్ల మందికి రూ. 25 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స అందించనున్నారు. సెప్టెంబర్ 2025లో క్యాబినెట్ అప్రూవల్ పొందిన ఈ పథకం త్వరలో పూర్తిగా అమలులోకి వస్తుంది. కార్డుతో సంబంధం లేకుండా ఏపీలో ఉన్న అందరికీ ఈ పథకం వర్తిస్తుంది. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 6 గంటల్లో అప్రూవల్, 2,493 నెట్‌వర్క్ ఆస్పత్రులలో చికిత్స అందిస్తారు. ఇది ఇన్సూరెన్స్.. నేరుగా ఇన్సూరెన్స్ కంపెనీలు ఆస్పత్రికి చెల్లిస్తాయి. అప్పటి వరకూ అయినా ప్రైవేటు ఆస్పత్రులను దారిలో ఉంచాల్సింది! ఆస్పత్రుల యాజమాన్యాలు కూడా ఇన్సూరెన్స్ స్కీమ్ వచ్చేస్తే తమకు ఇవ్వాల్సిన బాకీలను ఇక ప్రభుత్వం ఇవ్వదని ఇప్పుడే.. వసూలు చేసుకోవాలని అనుకుంటున్నాయి. అందుకే బంద్ ప్రారంభించారు. జగన్ హయాంలో పెట్టిన 2700 కోట్ల బాకీలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం చెల్లింపులు చేయాల్సి ఉంది. మొత్తంగా మూడు వేల కోట్ల బాకీ ఉందని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు అంటున్నాయి. వారికి ఏదో ఒకటి చెప్పి.. బుజ్జగించి.. పరిస్థితిని దారిలోకి తేవాలన్న సూచనలు ప్రభుత్వానికి వస్తున్నాయి. కానీ ప్రభుత్వం పట్టనట్లుగా ఉందని పేద ప్రజలు వాపోతున్నారు.

## కీటక జనీత వ్యాదుల పై అవగాహనా



**బద్వేల్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పురపాలక సంఘం గాంధీనగర్ సచివాలయ పరిధిలో మహేశ్వర్ రెడ్డి హైస్కూల్ నందు స్కూలు విద్యార్థిని విద్యార్థులకు డెంగ్యూ మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా వ్యాధులు దోమల ద్వారా వచ్చునని, వాటి నివారణ గురించి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఐ. సుబ్బరాయుడు, హెల్త్ సూపర్వైజర్,వి. శివరామి రెడ్డి అవగాహన కల్పించారు ముఖ్యముగా డెంగు వ్యాధి ఈడీస్ దోమ కుట్టడం ద్వారా వచ్చునని,ఇది పగటిపూట మాత్రమే కుడుతుందని,ఇది మంచి నీళ్లలో గుడ్లు పెట్టి పెరుగును అని విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు ఈ డెంగ్యూ వ్యాధిని నివారించేందుకు దోమ తెరలు వాడాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారానికి ఒకసారి ఫ్రైడే డ్రైడే చేసి మన ఇంటిలోని పాత్రలో ఉన్న నీటిని పారబోసి పాత్రలు ఎండబెట్టి మరలా నీళ్ళు నింపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి స్కూలు హెడ్ మాస్టర్, టీచర్లు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఐ. సుబ్బరాయుడు,హెల్త్ సూపర్వైజర్ వి.శివరామి రెడ్డి హెల్త్ అసిస్టెంట్ కే. వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎం ఎస్.కె కరిమున్, ఆశా కార్యకర్తలు, ఐ.రాములు, కే. ఉమాదేవి పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 15 గొర్రెల మృతి



**అత్తవారి 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కమలాపురం మండలం ఎర్రవల్లి కొత్తపల్లి వద్ద కుక్కల దాడిలో 15 గొర్రెల మృతి మరికొన్ని గాయాలయ్యాయి. ఖాజీపేట మండలం తిప్పాయపల్లె నుండి జీవనోపాధి పలాస్త్రం గొర్రెలు మేపుకోవడానికి వెళ్లి కుక్కల దాడిలో మల్లయ్య గొర్రెలు చనిపోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్న గొర్రెల కాపర్లు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలంటూ ఆవేదన దాదాపు లక్ష యాభై వేల రూపాయలు నష్టం కలిగిందని గొర్రెల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నవగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి



**దొర్నిపాడు అక్టోబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు మండలం అర్జునాపురం గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి శివాలయం మరియు శ్రీ ఆంజనేయస్వామి నవగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తదనంతరం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుడు నర్సిరెడ్డి ఆహ్వానం మేరకు విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అంబటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..

’సుఖశాంతులతో జీవించాలని” సునీల్ దంపతులకు ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..





**ఉదయగిరి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** కొండాపురం మండలంలోని కొమ్మి గ్రామంలో అంబటి వెంకటసుబ్బయ్య (లేట్)-రమణమ్మ గారి కుమారుడు సునీల్ కుమార్ వివాహ మహెూత్సవం ఆనందోత్సాహాలతో నిర్వహించబడింది. ఈ వివాహ మహెూత్సవ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన “నలుగు కార్యక్రమం” లో గౌరవనీయులైన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని వరుడు సునీల్ కుమార్‌కు స్వయంగా అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, “సునీల్ కుమార్ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ శుభసందర్భం ఎంతో ఆనందదాయకం. ఈ దంపతులు సుఖశాంతులతో, ఆనందాలతో, పరస్పర గౌరవంతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు బంధుమిత్రులు, గ్రామస్తులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వరుడుని ఆశీర్వదించారు.

# సలాం పోలీస్.... సలాం పోలీస్....





**విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు జోహార్.... జోహార్.....**

**నాయుడుపేట అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా నాయుడుపేటలో రక్తదాన శిబిరం..పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా డి.ఎస్.పి చెంచు బాబు, ఆదేశాల మేరకు నాయుడుపేట, పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు...ఈ కార్యక్రమంలో భాగంగా డి.ఎస్.పి చెంచు బాబు, అర్బన్ సీఐ బాబి, పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు...అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబి మాట్లాడుత.....లివిధి నిర్వహణలో భాగంగా ప్రజల ధన,మాన,ప్రాణాలు కాపాడటమే కాకుండా......ప్రమాదం జరిగి ఆపదలో ఉన్న అందరికీ తమ వంతుగా చేస్తున్న రక్తదానం ఉపయోగపడాలనే సదుద్దేశంతో ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం...దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు గుర్తుచేసుకుంటూ వారి స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించడమే మా కర్తవ్యం.. ...యువత, పట్టణంలోని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం ఆనందదాయకం...రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికేట్లు అందజేయడం జరిగింది....అంటూ తెలియజేశారు..ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆదిలక్ష్మి, పోలీసు సిబ్బంది, స్థానిక యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీవాసులకు నిత్యావసర వస్తువులు పంపిణీ....





**కావలి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి ఎండి ఫరూక్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి టిడ్కో కాలనీలో సమస్యలకు అతి త్వరలో పరిష్కారం - ఎమ్మెల్యే కృష్ణారెడ్డి వర్షాలు కురిసినప్పుడల్లా మద్దూరుపాడు వద్దగల టిడ్కో కాలనీలో వరద నీరు చేరుతోందని, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలియజేశారు. మెంథా తుఫాను నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టిడ్కో కాలనీ ముంపుకు గురవటంతో అక్కడ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో ప్రభుత్వం అందించిన నిత్యవసర వస్తువులను గురువారం కాలనీవాసులకు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ తుఫాను సమయంలో కాలనీ వాసుల కష్టాలను తాను స్వయంగా చూశానని చెప్పారు. వెంటనే ఆహారం, తాగునీరు అందించినట్లు గుర్తుచేశారు. కొద్ది గంటల్లోనే విద్యుత్ సరఫరా కూడా పునరుద్ధరిస్తామని చెప్పారు. కాలనీలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం తప్పక అందుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చిన్న చిన్న లోపాలు తప్ప టిడ్కో అపార్ట్మెంట్లను నాణ్యతతో నిర్మించారని, నియోజకవర్గంలో ఎక్కడా లేనివిధంగా ఈ కాలనీలోనే అండర్ గ్రౌండ్ కరెంట్ లైన్స్, సీవేజ్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. ఎంతో ముందు చూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టిడ్కో అపార్ట్మెంట్లకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కాలనీలో మరో 1600 కుటుంబాలు గృహప్రవేశాలు చేయాల్సి ఉందన్నారు. అయితే లోతట్టు ప్రాంతంలో కాలనీ నిర్మించడం వల్ల చెరువు నిండినప్పుడల్లా బ్యాక్ వాటర్ కాలనీలోకి వస్తోందన్నారు. ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ఇప్పటికే మున్సిపల్ శాఖ మంత్రికి ప్రతిపాదనలు అందించినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. చెరువు బ్యాక్ వాటర్ కాలనీలోకి రాకుండా రిటైనింగ్ వాల్ నిర్మించాల్సి ఉందన్నారు. అటవీ భూములతోపాటు రైల్వే ట్రాక్ ప్రాంతాల నుంచి వరద నీరు కూడా కాలనీలోకే వస్తోందన్నారు. ఆ వరద నీటిని జాతీయ రహదారి వైపు మళ్లించేందుకు ప్రత్యేక కాలువ అవసరం ఉందన్నారు. అలాగే కాలనీలోకి వరద నీరు చేరినప్పుడు, ఆ నీటిని ఎత్తిపోసేందుకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. ఈ మూడు పనులకు ప్రతిపాదన తయారు చేసి పంపామని, త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలియజేశారు. కాలనీవాసులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, చిన్న సమస్య వచ్చినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే వెంటనే స్పందించి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోళ్ల రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన బొల్లినేని, మేకపాటి





**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి.. విచారం వ్యక్తం...**

**బాధితులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన బొల్లినేని**

**ఉదయగిరి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** కర్నూలు వద్ద ఇటీవల జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం గోళ్లవారిపల్లె గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన సంఘటనపై మాజీ ఎమ్మెల్యేలైన బొల్లినేని వెంకట రామారావు, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.గురువారం గోళ్లవారిపల్లె గ్రామానికి చేరుకున్న బొల్లినేని వెంకట రామారావు, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాదంలో మృతి చెందిన గోళ్ల రమేష్, ఆయన తండ్రి గోళ్ల మాలకొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ, "ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం. కష్టార్జితంతో ఎదిగిన రమేష్ కుటుంబం ఇలాంటి విషాదాన్ని ఎదుర్కోవడం హృదయ విదారకం." అని అన్నారు.రమేష్ భార్య అనూష, పిల్లలు శశాంత్, మన్విత్‌ను కోల్పోవడం వంటి విషాదం మరెవరి జీవితంలోకి రాకూడదని ఆకాంక్షించారు. బాధలో ఉన్న మాలకొండయ్య కుమార్తె ధనమ్మ పరిస్థితిని ప్రస్తావిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి బొల్లినేని వెంకట రామారావు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# మాకు ఎంతో ఆప్తులు మాలేపాటి సుబ్బానాయుడు....





- **ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ..**
- **పార్టీ అధికారంలో లేనిరోజుల్లోనే పార్టీని ఇక్కడ నిలబెట్టారు...!**
- **ఇద్దరు మంచి లీడర్లను కోల్పోయాం..**
- **తమవంతు మద్దతు మాలేపాటి కుటుంబానికి ఎప్పుడూ ఉంటుంది...!**

**నెల్లూరు అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** ఇటీవల ఆకస్మిక మృతి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, భాను చందర్‌ల చిత్రపటాలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు నివాళులు అర్పించారు. గురువారం మాలేపాటి సుబ్బానాయుడు, భాను చందర్ దశదిన కర్మలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు.. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనేందుకు దగదర్తి రావడం విచారకరమన్నారు. పార్టీ అధికారంలో లేనిరోజుల్లోనే పార్టీని నిలబెట్టారని చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన ఇద్దరు మంచి నాయకులను కోల్పోవడం బాధాకరమన్నారు. మాలేపాటి సుబ్బానాయుడు తమకు ఎంతో ఆప్తులని, వారి మృతి తీరని లోటన్నారు. దగదర్తి మండల అధ్యక్షుడిగా, కావలి నియోజకవర్గ ఇన్ చార్జిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీకి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించారని గుర్తు చేశారు. మాలేపాటి సుబ్బానాయుడు గారి చివరి కార్యక్రమం మా కోవూరులో జరిగిందని గుర్తు చేశారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేయడమే గాక మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందారని, ఎంతో ఆప్యాయంగా ఉండే కుటుంబసభ్యుడిని కోల్పోయామన్నారు. సుబ్బానాయుడు కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో, గుంతకల్ నియోజకవర్గంలో పామిడి మండలంలో వైఎస్‌ఆర్సిపి గుంతకల్ బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి గారు, వైఎస్‌ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి గారు, వైఎస్‌ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి గారి ఆదేశాలతో పామిడి పట్టణంలో ఒక కోటి సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టామని వైఎస్‌ఆర్సిపి ఎస్సీ సెల్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు మాట్లాడారు. ఈ సందర్భంగా పామిడి మండల కేంద్రంలో 18వ వార్డులోని నారాయణస్వామి వీధి, సుదర్శన్ టాకీస్ ఏరియా, పలు కాలనీలలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం రమేష్ తో కలిసి చేపట్టారు. ఈ ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఈ ఉద్యమం ద్వారా రాష్ట్ర ప్రజల నుండి సంతకాలు సేకరించి, ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై నిరసన తెలియజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ప్రచారంలో భాగంగా నియోజకవర్గ మరియు జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నివారించాలన్నారు. ప్రైవేటీకరణ వల్ల వైద్య, విద్యా రంగాలపై పడే ప్రతికూల ప్రభావాలను ప్రజలకు తెలియజేస్తున్నా మన్నారు.

## కేతినేని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..



**కలిగిరి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** కలిగిరి మండలం వెలగపాడు పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో కేతినేని వారి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. కేతినేని సాంబశివరావు శ్రీమతి సుగుణ దంపతుల కుమార్తె తేజస్వి వివాహ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన గంధపు నలుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు వధువు తేజస్వి ని స్వయంగా అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వధువుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు నిండాలని, దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండిపోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, స్నేహితులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ఇస్కపాలెం గ్రామంలో అకాల మరణం చెందిన గంటా గోపి కుటుంబాన్ని పరామర్శించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..



**కొండాపురం అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)**కొండాపురం మండలం సాయిపేట పంచాయతీ పరిధిలోని ఇస్కపాలెం గ్రామానికి చెందిన గంటా గోపి గారు అకాల మరణం చెందడం దురదృష్టకరం. ఈ విషాదకర ఘటనపై గౌరవనీయ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు వ్యక్తిగతంగా ఇస్కపాలెం గ్రామాన్ని సందర్శించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెబుతూ ఈ క్లిష్ట సమయంలో తాను వారి పక్షాన ఉన్నానని భరోసా ఇచ్చారు. కుటుంబానికి కలిగిన తీవ్ర నష్టాన్ని పూరించలేమని పేర్కొంటూ, తన ప్రగాఢ సానుభూతిను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు కూడా ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ గారితో కలిసి కుటుంబానికి మద్దతు తెలుపుతూ నివాళులు అర్పించారు.

## పాలకొల్లు గవర్నమెంట్ కళాశాల విద్యార్థిని ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎంపిక.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 29.** పాలకొల్లులోని ఏ.ఎస్.ఎన్.ఎం. గవర్నమెంట్ ఆటనమస్ కళాశాల,సెకండ్ బి.ఎస్.సి కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని కె.విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్‌గా డీల్లీ లో జరిగే ప్రీ-రిపబ్లిక్ డే ప్యారేడ్ క్యాంప్ కు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో ప్రతిభ కనబరచి ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్ కు ముందుగా గుజరాత్ లో నిర్వహించే 10 రోజుల శిక్షణ శిబిరంలో విద్యార్థిని కె .విజయలక్ష్మి పాల్గొంటున్నదన్నారు. ఈ శిక్షణలో దేశభక్తి, సామాజిక సేవా కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాలు, సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి.కృష్ణ, ఐక్యుఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్.వి.డి.వి.విజయలక్ష్మి అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది విజయలక్ష్మిని అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గత 30 సంవత్సరాల కాలంలో ఏఎస్ఎన్ఎమ్ కళాశాల నుంచి ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని ఎంపిక కావటం కళాశాలకు గర్వకారణమని విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ నిరంతరం కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపల్ గారికి ఎన్ఎస్ఎస్ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. నన్నయ యూనివర్సిటీ వారు ఎ ఎస్ ఎన్ ఎమ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ యొక్క ప్రతిభను గుర్తించి ఎంపిక చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

# మాలేపాటి సుబ్బా నాయుడు, భానుచందర్ దశదినకర్మలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఘన నివాళులు..





మాలేపాటి కుటుంబానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రగాఢ సానుభూతి..!

**దగదర్తి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** దగదర్తి మండల కేంద్రంలో కీఎంఎశేఎం ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బా నాయుడు గారు మరియు దగదర్తి మండల యువ నాయకుడు కీఎంఎశేఎం మాలేపాటి భానుచందర్ గారి దశదినకర్మ కార్యక్రమంలో గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు హాజరై,కీఎంఎశేఎం సుబ్బ నాయుడు గారి, భానుచందర్ గారి చిత్రపటములకు పుష్పాంజలి ఘటించి, హృదయపూర్వకంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవకు అంకితభావంతో జీవితాన్ని గడిపిన మాలేపాటి సుబ్బా నాయుడు గారు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. ఆయన చేసిన సేవలు, రైతుల అభివృద్ధికి చూపిన కృషి మరువలేనివని పేర్కొన్నారు. అలాగే, యువ నాయకుడు మాలేపాటి భానుచందర్ గారు ప్రజలతో ఎప్పుడూ కలిసిమెలిసి, యువతలో స్ఫూర్తి నింపే నాయకుడిగా నిలిచారని గుర్తుచేశారు. కాకర్ల సురేష్ గారు వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో భగవంతుడు వారికి ధైర్యం, ఓర్పు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్నేహితులు, బంధువులు, గ్రామ పెద్దలు, అభిమానులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కీర్తిశేషులకు నివాళులు అర్పించారు.

# ప్రభావిత కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకుల పంపిణీ...



**వరికుంటపాడు అక్టోబర్30 (ప్రజాజ్యోతి ప్రతినిధి)కె. సంతోష్** మొంథ తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాలలో ఉన్నటువంటి కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిత్యవసర సరుకులను అందించడం ఎంతో శుభ పరిణామం అని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర అన్నారు. బుధవారం వరికుంటపాడు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలలో ఉన్నటువంటి 25 కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, చక్కెర ,నూనె, ఉల్లగడ్డలు, ఎర్రగడ్డలు ఒక్కో కేజీ చొప్పున 65 మందికి అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ అధికారులు గ్రామాలలో శివారు ప్రాంతాలలో, పాకాల లో ఉన్నటువంటి గిరిజనులను పునరావాస కేంద్రాలకు తీసుకొని వచ్చి వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నటువంటి అధికారుల సేవలు మరువలేని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారని అటువంటి ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలోనూ లేరన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూ ఎక్కడ ఏ అవసరం వచ్చినా ఆ మండలాలలో ఉండేటువంటి నాయకులకు అధికారులకు సూచనలు ఇచ్చి ప్రజలకు ఎవరికీ ఎటువంటి ఆటంకాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు. నిత్యవసర సరుకులతో పాటు కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి , సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆండ్రా నాగిరెడ్డి, యూనిట్ ఇంచార్జి నాదెండ్ల రాజా, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, ఆవుల అరుణమ్మ, నాయకులు తెల్లగొర్ల వెంకటయ్య, కొత్తులూరి మహాదేవ, గుర్రం కొండలరావు, గడ్డం పెద్ద వెంగయ్య తదితర నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# తోడుతున్న తరగని ఊట

**శిరివెళ్ల అక్టోబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్** విద్యుత్ మోటార్ల ద్వార వరద నీరు పంపింగ్ శిరివెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యి తగ్గులో ఉన్న నివాసాల సమీపంలో వరద నీరు విలిచి ఉండడం పట్ల సంబంధిత ప్రజలు సమస్య నివారణ కోసం తెలియజేయగా శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్విని కుమార్ వెంటనే స్పందించారు. వరద నీటిని పల్లపు తగ్గు ప్రాంతాల నుండి తరలించేందుకు విద్యుత్ మోటార్ల సహాయంతో నివారణ చర్యలు చేపట్టారు. ఖర్జూరపేట, దేగల పేట తగ్గు బజార్ ఒకటవ వార్డు తదితర కాలనీలలో వరద నీరు నిలిచి ప్రజలకు అసౌకర్యంగా తలెత్తడంతో విద్యుత్ మోటార్ ద్వారా ఉదయం 9 గంటల నుండి వరద నీటిని పంపింగ్ చేస్తున్నట్లు గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. నివాస ప్రాంతాలు పరిసరాలలో వర్షపు నీరు గాని వరద నీరు గాని నిలిచి ఉంటే సంబంధిత ప్రజలు నీరు నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిస్తే మురికి నీరుగా మారి దోమలు వృద్ధి చెంది దుర్వాసన వెదజల్లుతాయని ఉన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు నాంది పలుకుతూ నీటీ నిలువ ప్రాంతాలు లేకుండా జాగ్రత్త వహించాలని ఈవో అశ్విని కుమార్ పిలుపునిచ్చారు. ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక నివాసం వద్ద విద్యుత్ మోటార్ ద్వారా వరద నీటిని పంపింగ్ చేస్తుండగా ఏ మాత్రం నీరు తగ్గలేదని మధ్యాహ్నం తర్వాత తీరా పరిశీలిస్తే ఆ ఇంట్లో మరియు పరిసరాలలో నీటి ఊట ఉత్పత్తి అవుతున్నదని ఒకవైపు పంపింగ్ చేస్తుండగా మరోవైపు నీటి ఊట కొనసాగుతున్నదని ఈవో అశ్విని కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా అతి తక్కువ నేలకు సమాంతరంగా ఉన్న నివాస ప్రాంతాలలో గాని పరిసరాలలో గాని మట్టి తోలుకొని ఇతరుల నివాసాలకు సమాంతరంగా చదును చేసుకుంటే వర్షాకాలంలో నీరు నిలవకుండా ఉంటుందని సూచించారు. శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో పరిసరాల పరిశుభ్రతకు దోమల నిర్మూలనకు శానిటేషన్ వర్కర్ల ద్వారా అవసరమైతే జెసిబి యంత్రాల ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఇ.ఓ. అశ్విన్ కుమార్ తెలిపారు.



# పొదుపు లోన్ - ప్రైవేట్ వడ్డీ

**శిరివెళ్ల అక్టోబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్** అక్రమ వడ్డీ కట్టాలంటూ వేధింపులు. నంద్యాల జిల్లా ఎస్పీ ని ఆశ్రయించిన బాధితులు. శిరివెళ్ల మండల కేంద్రంలో నివసిస్తున్న పులుకు బషీరా అను మహిళా అనూష పొదుపు లక్ష్మి గ్రూపులో ఉంటూ. ప్రభుత్వ వెలుగు కార్యాలయం ద్వారా వెలుగు సీసీల ఆధ్వర్యంలో పొదుపు లోను దరఖాస్తు చేసుకోగా లక్ష రూపాయల లోనుకు గాను 10.000 రూపాయలు డిపాజిట్ పోను 90.000 రావలసి ఉండగా తన చేతికి 65000 మాత్రమే ఇచ్చారనీ అన్నారు. మిగిలిన పొదుపు గ్రూపు సభ్యులతో పాటు తాను నెలవారి కంతులు 8 కంతులు చెల్లించుకుంటూ వచ్చాననీ బ్యాంకులకు వడ్డీ అసలు న్యాయబద్ధంగా చెల్లించాననీ. ప్రస్తుతం తాను ఇవ్వవలసిన అసలు 35800మరియు 13300 వడ్డీ మొత్తం 49,200 బ్యాంకుకు వెలుగు ఆఫీస్ ద్వారా అప్పు ఉన్నట్లు తెలిపారు.అయితే బసీర అను పొదుపు మహిళ ప్రతి నెల చెల్లిస్తున్న పొదుపు డబ్బులు ఇంకా 15 వేల రూపాయలు బ్యాలెన్స్ అకౌంట్ లో ఉన్నాయనీ 49200 కు 15 వేల రూపాయలు జమ చేస్తే 34,200 నఅనూష పొదుపు గ్రూపుకు అప్పుగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ గారికి రాసిన ఫిర్యాదులో తెలియజేశారు.పొదుపు గ్రూపు లీడర్ అయినటువంటి షేక్ కరిష్మా మరియు ఆమె భర్త అయినటువంటి షేక్ జాకీర్ మరియు కుటుంబ సభ్యులు గబ్బర్, అమీనా ఇరువురు పొదుపులో బ్యాంకు ద్వారా రుణం పొందిన తాను వడ్డీ నెలకు నూటికి 10 రూపాయల ప్రకారం చెల్లించాలని గత కొన్ని నెలలుగా తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నట్లూ అర్జిలో పేర్కొన్నారు..


CCC అర్జీ యొక్క రశీదు పత్రము.
జిల్లా పోలీసు అధికారి వారి కార్యాలయము, నంద్యాల.
CCC అర్జీ నమోదు సంఖ్య:: C.No.693/CCC/SP-Off/25, Dt: 30.10.2025.
అర్జీ దారుని పేరు :: Basira w/o Saleem Basha
చిరునామా :: Sirivella
ఫిర్యాదు దారుని మొబైల్ నం:: 9390251298 9121101169
ఫిర్యాదు … చిరునామా:: CI Sirivella
… సంప్రదించవలసిన నంబరు:: 9154987020

వ్యక్తిగతంగా జాకీర్ వద్ద గాని పొదుపు లీడర్ కరిష్మా వద్ద గాని అప్పు చేయలేదు ప్రామిసరీ నోటు రాయలేదనీ. వెలుగు సిసి ద్వారా పొదుపు లోన్ బ్యాంకులో తీసుకున్నానీ బ్యాంకుకు వడ్డీతో సహా తిరిగి చెల్లించాననీ. న్యాయబద్ధంగా పొదుపులో ఉన్న డబ్బులు జమ చేస్తే 34,200 బ్యాంకు వడ్డీతో చెల్లిస్తానని ఎంత మొరపెట్టుకున్నా వారు వినడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.. అదిక డబ్బులు అధిక వడ్డీ వసూలు చేయాలన్న దురుద్దేశంతో జాకీర్, గబ్బర్ కరిష్మా అమీనా తదితరులు నేను మా అమ్మ ఇంటిలో ఉండగా మీదికి వచ్చి చీర పట్టి లాగి జుట్టు పట్టుకొని కింద పడవేసి కాలితో చేతులతో బజారులో జనం చూసే విధంగా విచక్షణ రహితంగా దాడి చేశారనీ ఆ సమయంలో నా తల్లి షాబోలి తాజున్ అక్క గారు రేష్మ సల్మా ముగ్గురు, వచ్చి విడిపించారనీ అర్జిలో తెలియ జేశారు. జిల్లా ఎస్పీ గారు న్యాయ న్యాయాలు విచారించి లేని అప్పుకు పది రూపాయల వడ్డీ చెల్లించాలని వేధింపులకు దాడులకు దూషణలకు మహిళా అని చూడకుండా అవమాన పరుస్తున్న పై వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని నాకు తగిన న్యాయం చేయలని అర్జీ ద్వార మొరపెట్టుకున్నారు.

## రైతులను ఆదుకునేలా చర్యలు

అధికారులతో ఎమ్మెల్యే వసంత సమీక్ష..



**జి.కొండూరు:(అక్టోబర్ 30 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ...రైతులెవరూ అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.మొంథా తుఫాను వల్ల జరిగిన పంట నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మైలవరం నియోజకవర్గంలో తుఫాను కారణంగా సంభవించిన వరదల వల్ల జరిగిన నష్టంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....ముఖ్యంగా వరిపైరు చేతికి వచ్చే దశలో ఈ విధంగా నీటమునగటం చాలా బాధాకరం అని,అలాగే పత్తి కూడా వరుసగా వర్షాల నేపథ్యంలో రైతులకు చేతికి అందకుండా పోతోందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, వాణిజ్య పంటలు చాలా చోట్ల దెబ్బతిన్నాయన్నారు. దీనిపై ఖచ్చితంగా ఎన్యుమరేట్ చేసి నష్టం జాబితాలను ప్రభుత్వానికి నివేదించాలన్నారు.అలాగే సీఎం చంద్రబాబు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి,రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామని ఇప్పటికే హామీ ఇచ్చారని అన్నారు.కౌలు రైతులకు కూడా వారికే నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అలానే వరి, పత్తి పైర్లలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. రైతులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పంట నష్టం తీవ్రత తగ్గించాలని ఆదేశించారు.

## అమీన్ పీర్ దర్గా ఉత్సవాలు..వైయస్ జగన్‌కు ఆహ్వానం



**అక్టోబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరుకావాలని మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌కు అహ్వానం అందింది.ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు.నవంబర్ 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని.. ఈ ఉత్సవాలకు హజరుకావాలని వైయస్ జగన్‌ను కోరారు.

## కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్స్ చింతకాయల బాబురావు.



**పోడూరు /ఆచంట, అక్టోబర్ 30,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడిన ప్రజా ఉద్యమ ధృవతార కామ్రేడ్ చింతకాయల బాబురావు ఆకస్మిక మృతి సిపిఎంపార్టీకి కార్మికు లోకానికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటుని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. కామ్రేడ్ చింతకాయల బాబురావు ఆకస్మాక మృతి పట్ల సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలను కార్మికులను, పేద ప్రజలను సంఘటతం చేసి ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి ఐక్య ఉద్యమాలను నిర్మించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్ వి ఎన్ శర్మ, తలుపురి బుల్లబ్బాయి, కుసుమ జయరాజు, నెక్కంటి కృష్ణమూర్తి, మన్నే బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్, బండి రంగారావు, , భాను నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, కేత నాగాంజనేయులు, తానే లంక లక్ష్మీనారాయణ, సురేష్ సురేష్ తదితరులు, కామ్రేడ్ చింతకాయల బాబురావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో పామిడి.కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** మండల పరిధిలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అనంతపురం నందు నిర్వహించిన తైక్వాండో పోటీలో పాల్గొని పలు పతకాలు సాధించారు.టి. సత్య బృస్లీ, హెచ్. నవనీత్, కీర్తి వన్య శ్రీ,ఎన్.జతిన్ రెడ్డి, సి. వెన్నెల రెడ్డి,కే.గగనదీపిక, ఎమ్.నంధిత,కే.హర్షిని,టి. బన్ని,ఏ.యన్విత నైనా గోల్డ్ మెడల్ సాధించారు.టి. సత్య గౌరవ్ లీ, వై.గోకుల్ కృష్ణ, పి. ఆస్పియా ఐమాన్, ఎస్కె. షాకీర్,బనవత్ ఉమామహేశ్వరీ సిల్వర్ మెడల్ సాధించగా,, వై.చరణ్ తేజ్,ఆర్.గణదీప్, తిరుపతి అభిరామ్,ఎమ్.శ్రీవర్ధన్, టి. గౌతమ్ నంద,జె.రాజు,ఎన్. పునీత్ రెడ్డి,బి.భవిష్యరెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కారస్పాండెంట్ ఆర్. అనురాధరెడ్డి, ఇంచార్జ్ కే. శశికళ, హై స్కూల్ టీచర్ టి. కవిత, పిఈటి వెంకటరమణ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఖాదర్ పూర్ పంచాయతీని అభివృద్ధి వైపు అడుగులు వేద్దాం...

**పంచాయతీ కార్యదర్శి ఎల్. వి.ప్రసాద్ సర్పంచ్ అన్నవరపు కృష్ణారెడ్డి**



**మర్రిపాడు అక్టోబర్ 30(ప్రజాజ్యోతి న్యూస్ )** మండలవ్యాప్తంగా మొంథా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులు కురిసిన వర్షాలు కారణంగా ఖాధర్ పూర్ పంచాయతీలో రోడ్లకి ఇరువైపులా మురుగు నీరు నిల్వ ఉన్న చోట నీటిని తొలగించి దోమల నివారణకు సర్పంచ్ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శివరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎల్ వి ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంతియాస్ సమక్షంలో గ్రీన్ అంబాసిడర్ రమణయ్య తో బ్లీచింగ్ చల్లించారు ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో శివరామిరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు అప్రమత్తంగా ఉండాలని మనం నివసించే పరిసరాల ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశాడు అదేవిధంగా ఖాదర్ పూర్ సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఖాదర్ పూర్ పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చి దిద్దడమే మా లక్ష్యమన్నారు. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శి పంచాయతీకి వనే తెచ్చే విధంగా పని చేయడంతో గ్రామ ప్రజలు గమనించి ఆయనకు ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.ఽ

## పిపిపి విధానం వల్ల పేద ప్రజలకు వైద్య విద్యా, దూరం.....

**వైసీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి.**



**సీతారామపురం అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి విధానం వల్ల పేద ప్రజలకు, విద్యార్థులకు విద్యా వైద్యం దూరమవుతాయని సీతారామపురం మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం సీతారామపురం బస్టాండ్ సెంటర్లో మండల ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి మరియు మాజీ ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దుకృష్ణం రాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్తులను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనపరిచే ధోరణిలో కూటమి ప్రభుత్వం నడుస్తుందన్నారు. పిపిపి విధానం వల్ల కూటమి పెద్దల జేబులు నిండుతాయే గాని పేద ప్రజలకు వైద్య ,విద్య దూరం అవుతూ ఖర్చు లేని నాణ్యమైన వైద్యాన్ని పొందడానికి పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.రాష్ట్రమంతటా ప్రజలందరూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వైసీపీకి బాసటగా నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరంలోనే ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటుందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎందుకు వదులుకున్నామా అని ప్రస్తుతం చింతిస్తున్నారన్నారు. అనంతరం ఇటీవల మరణించిన నారాయణమ్మ పేట గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రమణయ్య కుటుంబాన్ని, అదేవిధంగా ఇటీవల గుండె నొప్పితో మరణించిన బట్టల వ్యాపారస్తుడు సురేంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి బాలినేని మాబయ్య, వైసీపీ నాయకులు గుండ్లపల్లి తిరుపాలు, చింతంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కనమర్లపూడి పవన్, ఎస్.నారాయణరాజు, షేక్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.


## అతిరుద్ర హెూమ యాగాన్ని జయప్రదం చేయండి

**ఎమ్మెల్యే బివి**



**ఎమ్మిగనూరుఅక్టోబర్ 30(ప్రజా జ్యోతి):** పట్టణంలో రేపటి నుండి విశ్వశాంతి కొరకు జరిగే అతిరుద్ర హెూమాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డిపులుపునిచ్చారు. గురువారం వివర్స్ కాలనీ మైదానంలోని యాగానికి సంబందించిన ఏర్పాట్లను స్వరూపానంద స్వామి తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ యాగానికి తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ యాగం ని ఎమ్మిగనూరులో చేయాలని నిర్ణయించుకున్న స్వరూపానంద స్వామికి, ఆయన సంకల్పానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కడైతే హెూమాలు యాగాలు జరుగుతాయో అక్కడ పుణ్యఫలాలు లభిస్తాయని చరిత్ర చెబుతుందని ఆయన అన్నారు. ఈ యాగం ద్వారా నియోజకవర్గంలో పాటు రాష్ట్రానికి, దేశానికి, ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా ఖజానా కార్యాలయంలో కొత్త గా శ్రీ బి. శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు అక్టోబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు జిల్లా ఖజానా కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గౌరవనీయ శ్రీ బి. శ్రీనివాసులు గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థలో ఖజానా విభాగం కీలకమైన పాత్ర పోషిస్తున్నది. ఖజానా సిబ్బంది అందరి సమన్వయంతో, ప్రజా నిధుల పారదర్శక వినియోగం, సమయపాలన, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణలో శ్రీనివాసులు గారు మరింత నూతన దిశలో ముందుకు తీసుకువెళతారని విశ్వసిస్తున్నాము. ఆయనకు ఉన్న అనుభవం, నిబద్ధత, ప్రజాసేవా తపన ఖజానా విభాగానికి మరింత బలం చేకూరుస్తుంది. ఖజానా సిబ్బంది తరఫున ఆయనకు ఈ కొత్త బాధ్యతలలో విజయం, ఆరోగ్యం, ఆనందం కలగాలని కోరుకుంటూ ఁ జిల్లా ఖజానా వ్యవహారాలు మరింత చక్కగా సాగేలా ఆయన నాయకత్వం మార్గదర్శకంగా నిలుస్తుందని సిబ్బంది తెలిపారు.

## ఒమ్మంగిలో తుఫాన్ బాధితులకు అండగా ముదునూరి మురళీ కృష్ణంరాజు

**బాధితులకు సాయంగా రూ.10 వేలు,25 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు**




**కాకినాడ జిల్లా అక్టోబర్ 30(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి గ్రామం లో మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఇళ్లు కూలి నిరాశ్రయులైన వారిని కూటమి ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలని వైసీపీ నరసాపురం పార్లమెంటు పరిశీలికుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్ చేశారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో నరసాపురం ఇల్లు కూలిపోయిన పలు బాధితుల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రచారానికే పరిమితం కాకుండా బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముదునూరి డిమాండ్ చేశారు.చేతికొచ్చిన పంట నేల పాలవ్వడంతో అభాగ్యులైన రైతులను ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అరకొరగా కాకుండా అన్నదాత సుఖీభవ నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేసి ఇటువంటి ఆపత్కాల పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,వైసీపీ నాయకులు సీంద్రిపు భాస్కరరావు,నానిపల్లి చంటి,గంటా గంగబాబు,కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు,యువ నాయకుడు యాళ్ల ఏసుబాబుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సంగం బ్యారేజ్ కు తప్పిన ముప్పు

**చాకచక్యంగా మూడో పడవను ఒడ్డుకు చేర్చిన యంత్రాంగం**

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**

**నెల్లూరు, అక్టోబర్ 30 : నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి )** మొంతా తుఫాను నేపథ్యంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కొట్టుకువచ్చి సంగం బ్యారేజ్ సమీపానికి చేరిన పడవను గురువారం ఉదయం చాకచక్యంగా ఒడ్డుకు చేర్చినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మొత్తం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా దగ్గర ఉండి నిరంతరం అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తూ పర్యవేక్షించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. హుటాహుటిన అధికారులను అప్రమత్తం చేసి, ప్రతి బృందానికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించారు. మొత్తం 30 మంది చొప్పున ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, 100 మంది పోలీసు సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు గస్తీ బృందం, ఫైర్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంగా కృషి చేయడంతో పడవను సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగామని కలెక్టర్ వివరించారు. ప్రవాహ ధాటికి తీసుకురాలేకపోయిన మూడవ పడవను గురువారం ఉదయం చాకచక్యంగా ఒడ్డుకు చేర్చారు. లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతున్న సమయంలో 30 టన్నుల పడవ ప్రాజెక్టుకు తగిలితే సంగం బ్యారేజ్ ఉనికే ప్రశ్నార్థకమయ్యేదని కలెక్టర్ అన్నారు. అంతేకాకుండా 85 గేట్లతో 3,85,000 ఎకరాలు ఆయకట్టు భూములను సస్యశ్యామలం చేస్తున్న సంగం బ్యారేజ్ కు ప్రమాదం జరిగి ఉంటే నీరు వృధాగా పోయి రాబోయే సీజన్ లో రైతులు నష్టపోయేవారన్నారు. అలాగే పొదలకూరు, సంగం గ్రామాలకు మధ్య రాకపోకలు స్థంభించేవని అన్నారు. జిల్లా కలెక్టర్ సమయస్ఫూర్తి, సమర్ధ నిర్ణయాలతో ఎటువంటి ప్రమాదం లేకుండా సంగం బ్యారేజ్ ను, తద్వారా ప్రజలను కాపాడారని సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి జిల్లా ప్రజలందరి తరఫున జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు అభినందనలు తెలియజేశారు. బుధవారం (29వ తేది) భారీ వర్షాల తాకిడికి పై నుండి కొట్టుకువచ్చిన మూడు పడవలలో రెండింటిని అదే రోజు ఒడ్డుకు చేర్చిన విషయం తెలిసిందే. మిగిలిన మూడవ పడవ బ్యారేజికి ఎగువన 400 మీటర్ల దూరంలో పాత ఆనకట్ట క్రెస్ట్ అడ్డుకోవడంతో నిలిచిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే.


## వైభవంగా ప్రారంభమైన దుర్గా భవానీ అమ్మవారి దీక్షలు

**– మాలధారణ చేసిన గురుభవానీ కాపల ప్రసాద్**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో దుర్గా భవానీ అమ్మవారి దీక్షలు శ్రీకాకుళం జిల్లా అఖిల భారత భవానీ దీక్ష గురుపీఠం ట్రెజరర్ అయినటువంటి కపాల ప్రసాద్ గురుభవాని ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈయన 1993 వ సంవత్సరం నుండి నేటి వరకు ఎటువంటి ఆటంకాలు లేకుండా వరుసగా ఆ దుర్గా మాత దయ కృపతో నేటికి 32 సార్లు భవానీ అమ్మవారి మాలధారణ చేశారు. గురువారం నాడు సుమారు 20 గ్రామాల ప్రజలకు పొందూరు మండల కేంద్రంలో కంచి కామాక్షి ఆలయానికి సమీపంలో ఉన్న జయ దుర్గా భవానీ సన్నిధానంలో మాలధారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో భవానీలు మాలధారణ చేయడం జరిగిందన్నారు. నవంబర్ 1 నుండి 5వ తేదీ వరకు మండల దీక్షకు , నవంబర్ 21 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు అర్ధ మండల దీక్షలు ,డిసెంబర్ 12 నుండి 12 వ వరకు దీక్ష విరమణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 41 రోజుల పాటు మండల దీక్షలు చేసిన వాటికి అమ్మవారు అష్టైశ్వర్యాలను , ఆరురారుగ్యాలను , ఉన్నత విద్య , ఉద్యోగ , వివాహాది శుభకార్యాలను సిద్ధిస్తుందని తెలిపారు. అమ్మవారి దయకు పాత్రులు కావాలంటే కార్తీక మాసంలో 41 రోజుల మండల దీక్షలు చేయాలని పురాణాలు కూడా చెప్తున్నాయని పేర్కొన్నారు.

## కేతినేని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..



**కలిగిరి (ప్రజా జ్యోతి):అక్టోబర్ 30** కలిగిరి మండలం వెలగపాడు పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో కేతినేని వారి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. కేతినేని సాంబశివరావు శ్రీమతి సుగుణ దంపతుల కుమార్తె తేజస్వి వివాహ మహెూత్సవంలో భాగంగా నిర్వహించిన గంధపు నలుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు వధువు తేజస్వి ని స్వయంగా అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వధువుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు నిండాలని, దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, స్నేహితులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కి విశేష స్పందన...



**దుత్తలూరు అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి) డి ప్రసాద్** ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు మండలం భైరవరం పంచాయతీ లో జడ్పిటిసి సభ్యురాలు లెక్కల లక్ష్మీ కాంతమ్మ ఆద్వర్యం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, భైరవరము మాజీ సర్పంచ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు లెక్కల పెద మాలకొండారెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం కి ప్రజలు స్వచ్ఛందంగా పోటెత్తారు.. వెంటనే కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ ను ఆపి తమ లాంటి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు వైద్య విద్యను దగ్గర చేయలని నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో పబ్లిసిటీ వింగ్ జిల్లా అధ్యక్షులు అంకినపల్లి నరసింహా రెడ్డి, సర్పంచ్ రమణమ్మ,ఎంపిటీసీ పి. సుజాత, ఉప సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి ,సోషల్ మీడియా కన్వినర్ మురళీ రెడ్డి, కంభం వినయ్ రెడ్డి, పుల్లారెడ్డి,జీ. రమణయ్య వై ఎస్ ఆర్ సి పి ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యం..... ప్రజల హక్కు...



**ఉదయగిరి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రజారోగ్య రంగాన్ని కూటమి ప్రభుత్వం దారుణంగా దెబ్బతీస్తుంది గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ప్రభుత్వ ఆధ్వర్యంలో పెట్టాలని జగన్మోహన్ రెడ్డి గారు ప్రయత్నాలు చేసి కొన్ని కాలేజీలను ప్రభుత్వ రంగంలో పెట్టడం జరిగింది ప్రారంభించడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం ప్రైవేటీకరణ చేసి పెట్టుబడుతాయి వర్గాల చేతుల్లో ఈ మెడికల్ కాలేజీలను అప్పజెప్పాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి దీన్ని వ్యతిరేకిస్తూ ఉదయగిరిలోని అరుంధతి వాడలో కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకిస్తూ సంతకాల కార్యక్రమాన్ని ఈరోజు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉదయగిరి వైసీపీ నాయకులు దస్తగిరి అహ్మద్ ఎంఎస్ సలీం షేక్ షంషేర్ మట్ల హరి గోగుల రామయ్య వెంకటేశ్వర్లు బెజవాడ నానాజీ నాగేండ్ల గోవిందు గడ్డం ఏడుకొండలు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు..



**పామూరు అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు పావులూరి రామ్మోహన్ రావు కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి మేఘన, చిరంజీవి నరేష్ కుమార్ వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ మహెూత్సవంలో మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు మరియు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు నూతన వధూవరులను కలిసి, వారిని ఆశీర్వదించి, సుఖ సంతోషాలతో కూడిన వైవాహిక జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ పెళ్లి వేడుకకు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి పునః ప్రతిష్టకు విచేయుచున్నా భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ బోడె రామచంద్ర యాదవ్ గారు



**కాకినాడ జిల్లా అక్టోబర్ 30(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం, చినశంకర్లపూడి గ్రామం లో 1-11-2025 శనివారం రోజు సగర సోదరులు ప్రతిష్ట చేసిన అభయ ఆంజనేయ స్వామి వారి పునః ప్రతిష్టకు సగర సోదరులు ఆహ్వానం మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ గారు విచేయుచున్నారు. మొట్ట మొదటిగా ఈ నియోజకవర్గం కి విచేయుచున్నా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారటి వర్గాలకోసం అనునిత్యం పోరాడే పోరాట యోధుడు బోడె రామచంద్ర యాదవ్ గారికి ఘనంగా ఆహ్వానం పలకాలని గొంప శివ కుమార్ అన్నారు. ఉదయం 9:00 గంటలకు ఎర్రవరం బైపాస్ నుంచి బైక్ ర్యాలీ తో ఏలేశ్వరం, లింగంపర్తి మీదుగా చినశంకర్లపూడి చేరుకుంటారు. కావునా పార్టీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గం బీసీ, ఎస్సి, ఎస్టీ నాయకులు,యువకులు ఈ ర్యాలీ లో పాల్గొనలని కోరుకుంటున్నాం.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**శిరివెళ్ల అక్టోబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్ :** మందాల శివారెడ్డి. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు శిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వీరారెడ్డిపల్లి గ్రామంలోని పలువురు వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఇంటింటా పర్యటించి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించినట్లు మందాల శివారెడ్డి తెలిపారు. ఈ ఉద్యమానికి మెడికల్ మరియు ఐటీ విద్యార్థులు ఉద్యోగుల రైతులు సామాన్య ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. వీరారెడ్డి పల్లె గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేసిన అనంతరం కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా మందాల శివారెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకూ కోటి సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ అధినేత



వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపు మేరకు విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగుల నుండే కాకుండా ప్రజల నుంచి సైతం సంతకాలు సేకరించినట్లు మందాల తెలియజేశారు. ఈ సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ శిబిరంలో సంతకాలు చేస్తున్నారని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని మందాల శివారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు ప్రముఖులు రైతులు నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోగోలు మండలం, పాత బిట్రగుంట గ్రామ గిరిజన కాలనీ అంతా తుఫాన్ ప్రభావం వల్ల నీట మునగడం జరిగిందని,

**అక్టోబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** అక్కడికి అధికారులు ఎవ్వరూ పోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, కావున బోగోలు మండల అధికారులు గిరిజన కాలనీని సందర్శించి తగిన సహాయం చేయవలసి ఉన్నదనే వీడియో క్లిప్ కొన్ని సోషల్ మీడియా మాధ్యమాలలో వైరల్ అయిన విషయమై ఈ క్రింది విధంగా వివరించడమైనది. మొంతా తుఫాను ప్రభావంతో ఏర్పడిన భారీ వర్షాల కారణంగా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం పరిధిలోని కొండ బిట్రగుంట గ్రామంలోని ఎస్.టి. కాలనీ లోని కొన్ని ఇళ్లు లోతట్టు ప్రాంతంలో ఉండటంతో వి.ఆర్.ఓ. మరియు పంచాయతీ కార్యదర్శులు తేది 28.10.2025 రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో కాలనీని సందర్శించి, వర్షపు నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం సచివాలయ భవనానికి తరలివెళ్లవలసిందిగా కోరారు. అయితే, సదరు కుటుంబాలు అప్పుడు తరలివెళ్లడానికి నిరాకరించాయని బోగోలు మండల తహసీల్దార్ తెలిపారు. తరువాత రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ఎస్.టి. కాలనీలోని 4 ఇళ్లలోకి నీరు చేరింది. విషయం తెలిసిన వెంటనే తేదీ 29.10.2025 ఉదయాన జెసిబి ద్వారా నీటిని తొలగించి సంబంధిత 4 కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు, మరియు మధ్యాహ్న భోజనం అందించడమైనదని వివరించారు. కాలనీ పరిధిలో కేవలం 4 ఇళ్లకు మాత్రమే వర్షపు చేరగా, కాలనీ మొత్తం నీట మునిగినదని అనడంలో ఎటువంటి వాస్తవం లేదు మరియు గ్రామ సచివాలయ




ఉద్యోగులు ముందురోజే సదరు కాలనీ వాసులను పునరావాస కేంద్రాలకు తరలిరావాలని చెప్పినప్పటికీ వారు నిరాకరించియున్నారు. కావున కాలనీ వాసులను అధికారులు కలవలేదు అనే విషయంలో కూడా ఎటువంటి వాస్తవం లేదని తెలపడమైనది. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల గారు నిరంతరం అప్రమత్తతతో ఉంటూ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు నమోదైనప్పటికీ ఎక్కడ ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. గత నాలుగు రోజులుగా ఉదయం నుండి సాయంత్రం వరకు లోతట్టు ప్రాంతాల మండల స్థాయి అధికారులతో నేరుగా మాట్లాడుతూ వారిని అప్రమత్తం చేయడమే కాకుండా, ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి అప్రమత్తతగా ఉండటమే అసలైన మార్గంగా భావించి, ప్రతిరోజు అర్ధరాత్రి వరకు కలెక్టరేట్లోనే విధులు నిర్వహిస్తూ యంత్రాంగాన్ని పూర్తి సన్నద్ధం చేశారు.

# ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్





- వర్షపు నీటితో నిండిపోయిన ఉన్నత పాఠశాల ప్రాంగణం
- పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే కూన
- తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గంలోని పొందూరు మండలం తోలాపి గ్రామంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను గురువారం ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పర్యటించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేరిన మురుగు నీటిని గమనించిన ఎమ్మెల్యే తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల ఇబ్బందులను తెలుసుకుని, ముంపు నీరు తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను సూచించారు.తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులును ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి తమ సమస్యలను వివరించగా, వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామానుజుల,డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం, ఆర్. ఎం.బి అధికారులు , ఇరిగేషన్ ఏ.ఈ కార్యదర్శి వాడగా జనార్ధన, సర్పంచ్ ప్రతినిధి పప్పల రాధాకృష్ణ ,ఉప సర్పంచ్ పప్పల శ్రీనివాస్ రావు ,పి.ఎ .సి.ఎస్ డైరెక్టర్ దుంపల సత్యం, ఎంపీటీసీ పప్పల కల్యాణి ,పొన్నాడ గంగాధర్ రావు ,పొన్నాడ రామకృష్ణ , పొన్నాడ అప్పన్న , మాజీ సర్పంచ్ పొన్నాడ రామారావు ,కూటమి ముఖ్య నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతగిరి ఎం.పీ.పీ శెట్టి నీలవేణి పై ఎం.పీ.టీ.సీ సభ్యులు పాడేరు ఆర్డిఓ లోకేశ్వరరావు సమక్షంలో అవిశ్వాస తీర్మానం.

**అనంతగిరి మండలం. అక్టోబర్ 30. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరిమండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నీలవేణి( వైయస్సార్ పార్టీ ) పై అనంతగిరి మండల వైయస్సార్ పార్టీ కి సంబంధించిన 12. మంది ఎం.పీ.టీ.సీ సభ్యులు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు పాడేరు ఆర్డిఓ లోకేశ్వరరావు సమక్షంలో సభ్యులు చేతులెత్తి అవిశ్వాస తీర్మానానికి ఆమోదం తెలిపారు. అనంతరం పాడేరు ఆర్డిఓ లోకేశ్వరరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ అనంతగిరి మండల ఎం.పీ.పీ శెట్టి నీలవేణిపై ఎంపీటీసీ సభ్యులు చేతులెత్తి తీర్మానానికి ఆమోదించడం జరిగిందని మెజార్టీ సభ్యులు తీర్మానం గనుక సభ్యుల తీర్మాన సమాచార కాపీని జిల్లా అధికారి సీ.ఈ.వో. కుఆర్డీవో హోదాలో పంపించడం జరుగుతుందని తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేవరకు నీలవేణి ఎం.పీ.పీ హోదాలో ఉంటారని. అనంతరం ఎం.పీ.పీ ఎవరుఅనేది నిర్ణయం జరుగుతుందని అధికారి వెల్లడించారు.



## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే వసంత

**నందిగామ:(అక్టోబర్ 30 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గంలో కీసర దగ్గర మున్నేరు వాగు వరద ఉధృతి ప్రవాహాన్ని, మొంథా తుఫాను వల్ల లోతట్టు ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తో కల్సి పరిశీలించారు.అలాగే ఐతవరంలోని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు,నివాసంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని , మాజీ హొంమంత్రి వసంత నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య)తో కలిసి పలు విషయాలపై చర్చించారు. అనంతరం వారందరికీ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తుఫానును సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిందన్నారు. అలాగే రైతులను అన్నివిధాలా ఆదుకోవడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పంట నష్టం అంచనాలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యం, తాగునీటి భద్రతకు జాగ్రత్తలు తీసుకోవాలి



**అక్టోబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ముంతా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో తాగునీటి వనరులు కలుషితం అయ్యే అవకాశముందని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రజలకు సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు తమ ఆరోగ్యానికి పాటించాల్సిన సూచనలు :తాగునీటిని తప్పనిసరిగా మరిగించి, చల్లార్చి తాగాలి. నీటిని మూతలతో కప్పి ఉంచాలి, వర్షపు నీరు కలిసిన బావుల నీరు తాగకూడదు భోజనం ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలి. దోమతెరలు, కాయిల్స్ వాడాలి దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఇంటి ముందు గుంతలు, టైర్స్, కొబ్బరి చిప్పలు.. లాంటి వాటిల్లో నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ఇళ్ల చుట్టుపక్కల నిల్వ నీరు లేకుండా, చెత్త, కాలువలను శుభ్రపరచాలి. తాజాగా వండిన ఆహారం మాత్రమే తీసుకోవాలి. జ్వరం, విరేచనాలు, వాంతులు, టైఫాయిడ్ వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించాలి. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, ప్రభుత్వం చేపడుతున్న పరిశుభ్రత, ఆరోగ్య చర్యలకు సహకరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా కోరారు. జిల్లా యంత్రాంగం తాగునీటి వనరుల శుద్ధి, దోమల నియంత్రణ వంటి చర్యలను చేపడుతోంది. జిల్లా ప్రజల ఆరోగ్యం రక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం అని "జాగ్రత్తగా ఉండండి సురక్షితంగా ఉండండి" అని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ 2400 మొక్కజొన్న పంట కొనుగోలు చేయాలి..

.... బిజెపి ఎంపీటీసీ భగవాన్

**రుద్రవరం అక్టోబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్** కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన రూ 2400 లతో మొక్కజొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రుద్రవరం మండలం లోని కోటకొండ బిజెపిఎంపీటీసీ భగవాన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మండలంలోని కోటకొండ గ్రామ సమీపంలో రైతులు రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో మొక్క జొన్న రైతులు అధికంగా నంద్యాల జిల్లాలో పండిస్తారు. వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. మొక్క జొన్న ఇతనల్ హైడ్రోజన్ కు మద్యం తయారీకి చేపలకు కోళ్ల ఫోరమ్ కి ఎక్కువగా వాడతారన్నారు. అందువల్ల మొక్కజొన్న పంటకు మంచి గిరాకీ ఉంటుందన్నారు. ఇక్కడ దళారులు వర్షాలకు మొక్కజొన్న కు ఫంగస్ మరియు మొలకెత్తినై అని మరి తక్కువకు అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ 2400 తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పటు చేసి పంటను కొనుగోలు చేయాలన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.




## నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ.

**రుద్రవరం అక్టోబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిపిఎమ్ఓ, ఎన్ హెచ్ ఎం అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ కార్యక్రమాల ప్రగతిని రివ్యూ చేశారు. ఎన్సిడిసిడి 4.0 మరియు ఆర్ బి ఎస్ కే స్కూల్ అండ్ అంగనవాడి పిల్లల స్క్రీనింగ్ మెరుగు పరచవలననిమరియు సైక్లోనూ వల్ల వర్షములు విపరీతంగా వచ్చినందువలన ప్రజలకు కలుషిత నీటి వల్ల వచ్చు వ్యాధులను గురించి దోమ కాటు వల్ల వచ్చు వ్యాధులనివారణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించవలెనని సూచించారు. పీహెచ్సీ ఐ ఎల్ ఆర్ లేబర్ రూము పరిశీలించారు. ఈ హెచ్ ఆర్ ప్రగతిని రివ్యూ చేశారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి బాబు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



# కోటి సంతకాల సేకరణ,అది కేవలం ఒక సంతకం కాదు, కోటి గుండెల నిరసన....








ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి

**వరికుంటపాడు అక్టోబర్30 (ప్రజాజ్యోతి ప్రతినిధి)కె. సంతోష్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ అది కేవలం ఒక సంతకం కాదు కోటి గుండెల నిరసన అని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం వరికుంటపాడు మండలం దక్కునూరు, గణేశ్వరపురం గ్రామాలలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో మండల నాయకుల కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు చేపడుతున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు జరుగుతున్న కోటి సంతకాల సేకరణ,అది కేవలం ఒక సంతకం కాదు, కోటి గుండెల నిరసన. ప్రజలకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వైయస్ఆర్‌సీపీ శ్రేణులు వివరిస్తూ వారి నుంచి సంతకాలు సేకరిస్తున్నారు. ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోకపోతే పోరాటం ఉద్ధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి పేదల శ్రేయస్సు కంటే పార్టీ నాయకుల క్షేమమే ముఖ్యమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలలుగా రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తోందంటూ ధ్వజమెత్తారు. వైయస్ జగన్ జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలని 17 మెడికల్ కళాశాలలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం ఈ 17 నెలల పాలనలో వాటిని నిర్వీర్యం చేస్తోందని మండి పడ్డారు. మెడికల్ సీట్లు వద్దన్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనుకోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. లక్షల కోట్లు విలువ చేసే మెడికల్ కాలేజీలను అతి తక్కువ ధరలకు సింగిల్ టెండర్‌లోనే అమ్మకాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యం, వైద్య విద్యపై వ్యాపారం చేయొద్దని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే దుర్మార్గమైన ఆలోచనల్ని చంద్రబాబు విరమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగుంట శ్రీనివాసులు, నియోజకవర్గ బూత్ అధ్యక్షులు ఎర్రగుటి చెంచురెడ్డి, బాదం నారాయణరెడ్డి, వీరేంద్ర రెడ్డి, పేరం విష్ణు, చెన్నా రాయుడు, తూర్పు చన్నంపల్లి సర్పంచ్ యనమల ప్రభాకర్ రెడ్డి, ఉండేలా సుబ్బారెడ్డి, రాయవరపు మధు, యరగూటి చిన్న మాలకొండయ్య,బత్తిన కొండమ్మ,చల్లకొలుచు మాధవ చెవూరి ఏభినేజర్, అడుసుమల్లి సిసింద్రీ, మారాంరెడ్డి శివారెడ్డి, నారాయణరాజు, అంబటి రాజేష్, కొండయ్య, అభిరామ్, ,జాషువా, వెంకటరత్నం, సుధా, మాల్యాద్రి,కొండలరావు, చిందే భాస్కర్, చిందే నవీన్,పాలకొల్లు రాకేష్ రెడ్డి, బాలు,లక్ష్మి నారాయణ, రమణారెడ్డి, సింగంరెడ్డి సుబ్బారాయుడు, బాబు, మదన్ మరియు మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం





ఇది కేవలం సంతకం కాదు ...కోటి గుండెల నిరసన గర్జన

వైసిపి రైతు విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజా జ్యోతి తుగ్గలి** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పర్వం చేయవద్దంటూ గురువారం తుగ్గలి లో వైఎస్ఆర్సిపి నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు, వైసిపి రైతు విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, వైసిపి ఐటి విభాగపు అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి లకు ఎంపీటీసీ రాజు, మాజీ సర్పంచ్ లు పురుషోత్తం, గుత్తి శాంతమ్మ వైసిపి నాయకుడు గుత్తి దేవరాజు, ఆ కాలనీ వైసీపీ కార్యకర్తలు స్వాగతం పలికి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు, అలాగే పేదలను డాక్టర్లుగా చేసినందుకు మెడికల్ కాలేజీలను కేంద్ర ప్రభుత్వంతో మంజూరు చేయించారన్నారు. అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో అప్పగించి, పేదలను డాక్టర్లుగా కానివ్వకుండా, పేదలకు వైద్యం అందుకుండా చేస్తున్నారన్నారు. ఈ ఉద్యమానికి మెడికల్ మరియు ఐటీ విద్యార్థులు ఉద్యోగుల రైతులు సామాన్య ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ విషయంపై ప్రజలతో కలిసి వైఎస్సార్సీ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో 50 నుండి 60 వేల వరకు సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మామిల్లకుంట సత్తప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పుల్లో వాటా ఇచ్చారు.. మాకు ఆస్తుల్లో, సంపదలో వాట ఇవ్వరా



**హైదరాబాద్ :** లక్డి కపుల్ లోని అశోక హోటల్ లో 130 బీసీ కుల సంఘాలతో ఎంపీ ఆర్ కృష్ణయ్య సమావేశం నిర్వహించారు... ఈ కార్యక్రమానికి వివిధ బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ లీగల్ గా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ల కల్పించాలి..పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునేది లేదు. మాకు బిచ్చం వద్దు. మాకు న్యాయంగా కావాలి..రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాటం ఆగదు..నవంబర్ రెండో వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్ర నిర్వహిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు కూడా వచ్చాయి. మొన్న జరిగిన బంధు లో 350 మందిని అక్రమంగా అరెస్ట్ చేశారు. దేశం మన వైపు చూస్తుంది. భారత దేశంలో బీసీ కులాల ఉద్యమం తెలంగాణ నుండి ప్రారంభమైంది. మన ఉద్యమానికి ప్రభుత్వాలు భయబడుతున్నాయి. కేసులు పెట్టడం అన్యాయం. పోరాడుతుంటే నాయకత్వం అదే వస్తుంది. నేను పార్టీలను, ప్రభుత్వాలను ఎదుర్కోవాలి. బీసీ లకు చట్టపరంగా రిజర్వేషన్లు అమలు అయ్యాకే నాజీవి పోయిద్ది. వేరే రాష్ట్రాలలో బీసీ ఉద్యమం లేదు. వేరే రాష్ట్రాలకు కూడా మన ఉద్యమం తీసుకెళదాం. బిసి బిల్లు పార్లమెంటులో పెట్టి, రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆగదు. కొట్లాడి గురుకులాలు, హాస్టల్లో ఫీజు రీయింబర్స్మెంట్ సాధించుకున్నాం. ఇక సాధించవలసింది రాజ్యాధికారం మాత్రమే. ఉద్యమం పెరిగే కొద్ది పోటీ తత్వం పెరుగుతుంది. మన బిడ్డలు ఎమ్మెల్యేలు అయ్యే స్థాయికి ఉద్యమాన్ని తీసుకెళ్లాలి. ఉస్మానియా యూనివర్సిటీ మరొకసారి వీరవిజృంభన చేయాలి. రాజ్యాధికారం సాధించడమే నా చివరి కోరిక. మాకు 76 ఏండ్లుగా అన్యాయం చేశారు. రెడ్డి జాగృతి వాళ్ళు కేసు వేసి ఆపడం ఎంత వరకు న్యాయం. మా నోటికడా అన్నం ముద్ద లాక్కుంటున్నారు రెడ్డి జాగృతి వాళ్ళు. రిజర్వేషన్ వ్యతిరేకులే ఆటంకం. ఇంకా ఏ ఆటంకాలు లేవు. అప్పుల్లో వాటా ఇచ్చారు.. మాకు ఆస్తుల్లో, సంపదలో వాట ఇవ్వరా. ప్రతి పార్టీలో బీసీ లు ఉన్నారు. బీసీలను అనుగదొక్కుతున్నారని అన్నారు.

## వరద నీళ్లలో బీఆర్ఎస్ నేతలు

**వరంగల్ :** భారీ వర్షాలతో వరంగల్ నగరం నీట మునుగుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఊరేగడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంత్రుల జల్సాలకు హెలికాప్టర్లు వస్తాయి గానీ, ప్రజలు ఆపదలో ఉంటే రావా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. హనుమకొండలోని జులైవాడ, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డు తదితర జలమయమైన ప్రాంతాల్లో ఆయన గ్రేటర్ వరంగల్ అధికారులతో కలిసి పర్యటించి, వరద పరిస్థితిని సమీక్షించారు. సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ... "మొంథా తుఫాన్ కారణంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజల ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసరాలు, టీవీలు, బీరువాల వంటి విలువైన వస్తువులు నాశనమయ్యాయి. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీళ్లలోనే గడపాల్సి రావడం దారుణం" అని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాన్ తీవ్రతను ముందస్తుగా అంచనా వేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు. సమ్మయ్య నగర్‌లో పశువులు, గేదెలు వరద ఉద్ధృతికి కొట్టుకుపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా ఉండే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. "వరద సమయంలో మంత్రులు జిల్లాలకు ఇన్‌చార్జులుగా ఉండి ప్రజలకు అండగా నిలవాలి. కానీ, జూబ్లీహిల్స్‌లో డివిజన్లకు ఇన్‌చార్జులుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉంది" అని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే వరద ముంపు ప్రాంతాల్లో ఆస్తి నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రైతులను ఆదుకుంటాం మంత్రి పొన్నం



**సిద్దిపేట :** హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. కోహెడ మండలం బస్వాపూర్ పోరెడ్డిపల్లిలో వరద ఉధృతికి తెగిపోయిన రోడ్లను పరిశీలించారు. బస్వాపూర్ అక్కెనపల్లి మధ్య వెళ్ళే బ్రిడ్జి వద్ద మోయ తుమ్మెద వాగు, ముంపునకు గురైన వారి పంట, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ కరీంనగర్,సిద్దిపేట,హనుమకొండ జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ పరిధిలో పూర్తిగా నష్టం జరిగింది. రైతాంగం పూర్తిగా నష్టపోయింది. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతింది..కొట్టుకుపోయింది. రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయి. ఇప్పుడే ముఖ్యమంత్రి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హుస్నాబాద్ లో పర్యటించాలని ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేశాం. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలి..ఇక్కడ పర్యటించాలి. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని ప్రభుత్వం బాధ్యత గా రైతులను ఆదుకుంటాం. నియోజకవర్గంలో

## మత్తు రహిత సమాజం నిర్మాణం మనందరి బాధ్యత..



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (ఫోర్ట్)లో గురువారం "డ్రగ్స్ మరియు గంజాయి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం" నిర్వహించబడింది. ఈగల్ ఆ.కే. రవి కృష్ణ, ఆదేశాల మేరకు మరియు జిల్లా పి. జగదీశ్, సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుత్తి పోలీస్ స్టేషన్ సబ్ఇన్‌స్పెక్టర్ సురేశ్ బాబు , ఈగల్ సెల్ అనంతపురం సబ్ఇన్‌స్పెక్టర్ బి. హనుమంతు పాల్గొన్నారు. విద్యార్థులకు చట్టం1985లోని ముఖ్య నిబంధనలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే శారీరకమానసిక దుష్ప్రభావాలు, మరియు ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972 ద్వారా లేదా ఈగల్ సోషల్ మీడియా కోడ్ ద్వారా గోప్యంగా సమాచారం అందించే విధానం గురించి వివరంగా తెలియజేశారు. ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మత్తు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** మండల పరిధిలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అనంతపురం నందు నిర్వహించిన తైక్వాండో పోటీలో పాల్గొని పలు పతకాలు సాధించారు.టి. సత్య బృస్లీ, హెచ్. నవనీత్, కీర్తి వన్య శ్రీ,ఎన్.జతిన్ రెడ్డి, సి. వెన్నెల రెడ్డి,కే. గగనదీపిక, ఎమ్.నంధిత,కే.హర్షిని,టి. బన్వి,ఏ.యన్విత నైనా గోల్డ్ మెడల్ సాధించారు.టి. సత్య గౌరవ్ లీ, వై.గోకుల్ కృష్ణ, పి. ఆస్పియా ఐమాన్, ఎస్కె. షాకీర్,బనవత్ ఉమామహేశ్వరీ సిల్వర్ మెడల్ సాధించగా,, వై.చరణ్ తేజ్,ఆర్.గణదీప్, తిరుపతి అభిరామ్, ఎమ్. శ్రీవర్ధన్, టి. గౌతమ్ నంద,జె.రాజు,ఎన్. పునీత్ రెడ్డి,బి.భవిష్యరెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కారస్పాండెంట్ ఆర్. అనురాధరెడ్డి, ఇంచార్జ్ కే. శశికళ, హై స్కూల్ టీచర్ టి. కవిత, పిఈటి వెంకటరమణ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారములో దూసుకెళ్తున్న వనపర్తి శ్రేణులు.

**వనపర్తి :** మాగంటి.సునీత గెలుపుకోసం శ్రమిస్తున్న శ్రేణులు.నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో రహ్మత్ నగర్ డివిజన్లో 152బూతు నుండి 160బూతు ఇంచార్జీలుగా ఉంటూ స్థానిక నాయకుల సమన్వయం చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. 23నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను గుర్తుచేస్తూ ఆరు గ్యారంటీలు అయిన మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,ఆటో కార్మికులకు 15000,కళ్యాణ లక్ష్మీలో తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు రైతులకు రైతు భరోసా,రుణ మాఫీ,వంటి పథకాలు ఇవ్వకుండా హరిగోస పెడుతున్నారని వివరించారు.

ప్రజలు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత మంచినీళ్ళు,కరెంట్ రావడం లేదని రోడ్లు అధ్వానంగా తయారు అయినాయని మళ్ళీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కె.సి.ఆర్ ని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని మాగంటి.సునీత గెలుపు ఖాయం అని శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి,మాజీ జెడ్.పి.టి.సి బోర్ల.భీమయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, ధర్మా నాయక్,మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము,పాతపల్లి.గోవిందు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి,బొల్లారం.నారాయణ,మాజీ సర్పంచ్ రాధాకృష్ణ,లోకేష్,శంకర్ నాయక్,కృష్ణ నాయక్,జయరాములు,గోవిందు నాయక్,గోపి,బాలరాజు తదితరులు పాల్గొంటున్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీకగా "రన్ ఫర్ యూనిటీ 2ఐ రన్" కార్యక్రమం

**వనపర్తి :** సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆలోచనలను స్మరించుకుంటూ, దేశ ఐక్యతకు ప్రతీకగా ప్రతి ఒక్కరూ "రన్ ఫర్ యూనిటీ 2ఐ రన్" లో పాల్గొని జాతీయ ఐక్యతకు అంకితభావాన్ని చాటాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31 బబి ) ను పురస్కరించుకొని సర్దార్ వల్లభయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ 2ఐ రన్" ఉదయం 7:00 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి ఎకో పార్క్ వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో యువత, ప్రజా ప్రతినిధులు సామాజికవేత్తలు, కవులు కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "దేశ ఏకత, సమైక్యతకు ప్రతీకైన సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఐక్యతకు ప్రతీకగా 'రన్ ఫర్ యూనిటీ' లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, కవులు, కళాకారులు, వివిధ రంగాల ప్రముఖులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్బంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

**రాజన్న సిరిసిల్ల :** భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నేడు ఉదయం 7:00 గంటలకు జిల్లాలో కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు మరియు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రన్ ఫర్ యూనిటీ, కార్యక్రమంలో భాగంగా రన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రన్ లో ప్రజలు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఐక్యత,జాతీయ సమైక్యత స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రంతో పాటుగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించే రన్ ఫర్ యూనీటి కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

## బిజినెస్

### శాంసంగ్ డిజిటల్ కీ..
### ఇకపై ఫోన్‌తోనే కారు అన్ లాక్



ప్రముఖ మొబైల్ ఫోన్ తయారీ సంస్థ కీలక ఫీచర్ తీసుకువచ్చింది. శాంసంగ్ గెలాక్సీ మొబైల్స్ లో కార్ అన్‌లాకింగ్ ఫీచర్ తీసుకువచ్చింది. ఈ ఫీచర్ ద్వారా ఫిజికల్ కీ లేకుండా ఫోన్‌తోనే కారును స్టార్ట్ చేయడం, అన్ లాక్ చేయడం లాంటివి చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఇది మహీంద్రా ఎలక్ట్రికల్ ఎస్‌యూవీ వాహనాలకు మాత్రమే పనిచేస్తుంది. అంతే కాకుండా డిజిటల్ కార్ కీ పేరుతో గెలాక్సీ ఫోన్లలో ఈ ఫీచర్ అందుబాటులోకి తీసుకువస్తోంది. నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్, అల్ట్రా వైడ్ బ్యాండ్, టెక్నాలజీల సాయంతో ఇది పనిచేస్తుంది. కార్ మోడల్ ఆధారంగా డిజిటల్ కీ అనుసంధానం అవుతుంది. అంతే కాకుండా ఒకసారి ఫోన్ లోని యాప్ తో పెయిర్ చేసిన తరవాత యూజర్ ఫోన్ ను కారుకు దగ్గరగా తీసుకెళ్లగానే ఆటోమెటిక్‌గా అన్ లాక్ అవుతుంది. డిజిటల్ కీ యాప్ ద్వారా ఇతరులకు సైతం కారు యాక్సెస్ ఇచ్చే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఫోన్ పోగొట్టుకుంటే లేదా మర్చిపోతే శాంసంగ్ ఫైండ్ సర్వీసెస్ ద్వారా రిమోట్ గా కీ ని లాక్ చేయవచ్చు, లేదంటే పూర్తిగా తొలగించవచ్చు.

### ఫేస్‌బుక్, లింక్డ్‌ఇన్ తరహాలో
### తవాట్సాప్‌లోనూ కవర్ ఫోటో ఫీచర్




ప్రముఖ మేసేజింగ్ యాప్ వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చే పనిలో ఉంది. సాధారణంగా ప్రొఫైల్, కవర్ ఫోటోలు సోషల్ నెట్‌వర్కింగ్ అకౌంట్ల తీరులో కీలక పాత్ర పోషిస్తాయి.దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫేస్‌బుక్, లింక్డ్‌ఇన్ తరహాలో కవర్‌ఫోటో ఫీచర్ అందించడానికి సన్నాహాలు చేస్తోంది. కవర్ ఫోటోలు ఇప్పటివరకు వాట్సాప్ బిజినెస్ అకౌంట్లకు మాత్రమే ఉన్నాయి, దీన్ని ఇప్పుడు అందరికీ అందుబాటులోకి తెచ్చే చర్యలు తీసుకుంటున్నట్టు వాట్సాప్ తెలిపింది. ప్రొఫైల్ కస్టమైజేషన్‌లో భాగంగా ఈ సదుపాయాన్ని సాధారణ కస్టమర్లకు కూడా అందించాలని భావిస్తున్నట్టు వాట్సాప్ పేర్కొంది. ప్రస్తుతం ఈ ప్రక్రియను అభివృద్ధి చేస్తున్నామని, త్వరలో కస్టమర్లకు అందిస్తామని స్పష్టం చేసింది. అయితే, ఎప్పటికీ అందుబాటులోకి వస్తుందనే విషయం వాట్సాప్ చెప్పలేదు. భవిష్యత్తులో వాట్సాప్ అప్‌డేట్‌లో దీన్ని తీసుకొస్తామని, కొత్త ఫీచర్‌ను ఉపయోగించి కస్టమర్లు తమ ప్రొఫైల్ సెట్టింగ్స్ ద్వారా నచ్చిన ఫోటోను కవర్ ఫోటోగా పెట్టుకోవచ్చని వాట్సాప్ తన బ్లాగ్ పోస్ట్‌లో వివరించింది. దీనికి ప్రత్యేకమైన ప్రైవసీ సెట్టింగ్ కూడా ఉంటుందని, కవర్ ఫోటోను ఎవరు చూడాలనే ఆప్షన్ కూడా ఇవ్వనున్నట్టు సమాచారం. ప్రస్తుతం ప్రొఫైల్ ఫోటోకు ఉన్నట్టుగానే మై కాంటాక్ట్స్, ఎవ్రీవన్, నోబడీ లాంటి ఎంపికలుంటాయి.

# ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ ‘లేఆఫ్స్’ కలకలం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మరియు కృత్రిమ మేధస్సు వంటి సాంకేతికత వేగవంతం కావడంతో, బహుళజాతి కంపెనీలు ఉద్యోగుల తొలగింపులను (లేఆఫ్స్) భారీగా ప్రకటిస్తున్నాయి. కేవలం కొన్ని నెలల్లోనే లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడ్డారు. ముఖ్యంగా, యూపీఎస్‌లో 48,000, అమెజాన్‌లో 30,000, ఇంటెల్‌లో 24,000, మరియు నెస్లేలో 16,000 వంటి భారీ సంఖ్యలో ఉద్యోగాల కోతలు జరిగాయి. వీటితో పాటు, యాక్సెంచర్, ఫోర్డ్ వంటి కంపెనీలు కూడా ఒక్కొక్కటి 11,000 చొప్పున ఉద్యోగులను తొలగించాయి. ఈ గణాంకాలు ప్రపంచ కార్మిక మార్కెట్‌లో నెలకొన్న అస్థిరతకు అద్దం పడుతున్నాయి. పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ ప్రకటించిన జాబితాలో ఇతర టెక్, ఫార్మా మరియు కన్సల్టింగ్ దిగ్గజాలు కూడా ఉన్నాయి. మైక్రోసాఫ్ట్‌లో 7,000, పీడబ్ల్యూసీలో 5,600, సేల్స్‌ఫోర్స్‌లో 4,000 మరియు ఫార్మా దిగ్గజం నోవో నార్డిస్క్‌లో 9,000 ఉద్యోగాల కోతలు నమోదయ్యాయి. ఈ తొలగింపులు కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా, లాజిస్టిక్స్, టెక్నాలజీ, ఆహార పరిశ్రమ, ఆటోమొబైల్ మరియు కన్సల్టింగ్ వంటి వివిధ కీలక రంగాలకు విస్తరించాయి. దీని ద్వారా, ఆర్థిక మాంద్యం భయాలు, పెరుగుతున్న నిర్వహణా ఖర్చులు, మరియు వ్యయ నియంత్రణ చర్యలు కంపెనీల వ్యూహంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని స్పష్టమవుతోంది. ఈ సామూహిక లేఆఫ్స్‌కు అనేక కారణాలు దోహదపడుతున్నాయి. కోవిడ్-19 మహమ్మారి సమయంలో అధిక లాభాలు మరియు డిమాండ్‌ను అంచనా వేసి, అవసరానికి మించి ఉద్యోగులను నియమించుకోవడమే




ప్రధానంగా కనిపిస్తుంది. అయితే, ప్రస్తుతం ఆర్థిక వృద్ధి మందగించడం, రుణాలపై వడ్డీ రేట్లు పెరగడం వంటి స్థూల ఆర్థిక ఒత్తిళ్లు కంపెనీల లాభాలపై ప్రభావం చూపుతున్నాయి. వీటికి తోడు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వేగంగా అభివృద్ధి చెందడం వల్ల అనేక మానవ వనరుల పనులను యంత్రాలు భర్తీ చేయగలుగుతున్నాయి. ఫలితంగా, కంపెనీలు తమ వ్యాపార నమూనాలను “లీన్”గా మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి, ఇందులో భాగంగానే అనవసరమైన లేదా పునరావృతమయ్యే పాత్రలను తొలగిస్తున్నాయి. ఈ లేఆఫ్స్ కేవలం ఉద్యోగాలు కోల్పోయిన లక్షలాది మంది జీవితాలపైనే కాక, మొత్తంగా కార్మిక మార్కెట్ మరియు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఒకవైపు, అనుభవం ఉన్న నిపుణులు సైతం కొత్త ఉద్యోగాల కోసం తీవ్రంగా పోటీ పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# కృత్రిమ మేధ చిప్‌లకు భారీ డిమాండ్‌తో కంపెనీ దూకుడు

కృత్రిమ మేధ రంగంలో ప్రభంజనం సృష్టిస్తున్న చిప్‌మేకర్ ఎన్విడియా కార్పొరేషన్ చరిత్ర సృష్టించింది. బుధవారం ట్రేడింగ్‌లో కంపెనీ మార్కెట్ విలువ తొలిసారిగా 5 ట్రిలియన్ డాలర్ల మైలురాయిని అధిగమించింది.మార్కెట్ ప్రారంభంలోనే కంపెనీ షేర్లు 3 శాతానికి పైగా పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐకి పెరుగుతున్న డిమాండ్‌తో అత్యధికంగా లాభపడిన సంస్థగా ఎన్విడియా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. 5 శాతం పెరిగిన ఈ కంపెనీ షేర్లు, బుధవారం కూడా అదే జోరును కొనసాగించాయి. ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్‌తో సమావేశం కానున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను మరింత బలపరిచాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీకి ముందు, ఎన్విడియా బ్లాక్‌వెల్ ఏఐ ప్రాసెసర్లపై చర్చించేందుకు ఈ సమావేశం జరగనుంది. ఈ ప్రకటనతో, కంపెనీకి అతిపెద్ద మార్కెట్లలో ఒకటైన చైనాకు చిప్‌ల అమ్మకాలపై ఉన్న ఆంక్షలు సడలించే అవకాశం ఉందన్న అంచనాలు పెరిగాయి.కేవలం నాలుగు నెలల క్రితమే 4 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన ఎన్విడియా, ఇంత తక్కువ సమయంలోనే 5 ట్రిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరడం విశేషం. ఏఐ ప్రాసెసర్లకు రికార్డు స్థాయిలో ఉన్న డిమాండ్, వరుసగా కుదుర్చుకుంటున్న భాగస్వామ్యాలు కంపెనీ అసాధారణ వృద్ధికి కారణంగా నిలుస్తున్నాయి. ఇటీవల సీఈఓ జెన్సన్ హువాంగ్ మాట్లాడుతూ.. తమకు 500 బిలియన్ డాలర్ల విలువైన కొత్త చిప్ ఆర్డర్లు వచ్చినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, రోబోట్యాక్సీల అభివృద్ధి కోసం ఉబర్‌తో, 6జీ టెక్నాలజీ కోసం నోకియాలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడి, తర్వాతి తరం చాట్‌జీపీటీ కోసం కొత్త ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు ఓపెన్‌ఏఐతో 100 బిలియన్ డాలర్ల ఒప్పందం వంటి కీలక భాగస్వామ్యాలను ప్రకటించింది.




మరో కీలక ఒప్పందంలో భాగంగా, అమెరికా ఇంధన శాఖతో కలిసి ఏడు ఏఐ సూపర్ కంప్యూటర్లను నిర్మించడానికి ఎన్విడియా పనిచేస్తోంది. ఇది హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ రంగంలో కంపెనీ నాయకత్వాన్ని మరింత సుస్థిరం చేస్తోంది.

# కుదిరితే పదకొండో స్థానంలో కూడా ఆడిస్తారు: బీసీసీఐపై మాజీ క్రికెటర్ విమర్శలు

టీ20 ప్రపంచకప్-2024 తర్వాత టీమిండియా ఓపెనర్‌గా వచ్చి అదరగొట్టాడు సంజూ శాంసన్ పదమూడు ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా వచ్చి 183కు పైగా స్ట్రైక్‌రేటుతో పరుగులు రాబట్టాడు. ఇందులో ఏకంగా మూడు శతకాలు కూడా ఉండటం గమనార్హం.

**గిల్ రాకతో గందరగోళం**

అయితే, ఆసియా టీ20 కప్-2025 సందర్భంగా శుబ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా రీ ఎంట్రీ ఇవ్వడంతో సంజూకు కష్టాలు మొదలయ్యాయి. భవిష్య కెప్టెన్ గిల్ ఓపెనర్‌గా వచ్చేందుకు సంజూపై వేటు వేసింది యాజమాన్యం. ఇక ఆ టోర్నీలో సంజూకంటూ బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రత్యేక స్థానం లేకుండా పోయింది. ఆసియా కప్ టోర్నీలో మూడుసార్లు ఐదో స్థానంలో.. ఓసారి ఆరో స్థానంలో సంజూను బ్యాటింగ్‌కు పంపారు. ఇక బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లోనైతే ఎనిమిదో స్థానం వరకు అతడికి పిలుపేరాలేదు. వికెట్ కీపర్‌గా మాత్రమే టోర్నీ ఆసాంతం అతడి సేవలు వాడుకున్నారు. తాజాగా ఆస్ట్రేలియా పర్యటనలోనూ తొలి టీ20లో శుబ్‌మన్ గిల్- అభిషేక్ శర్మ తో కలిసి భారత ఇన్నింగ్స్ ఆరంభించాడు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ కెప్టెన్, మాజీ చీఫ్ సెలక్టర్ క్రిష్ణమాచారి



శ్రీకాంత్ సంజూ శాంసన్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు.

**దురదృష్టవంతుడైన ఆటగాడు**

యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడుతూ.. “జట్టులో ప్రస్తుతం అత్యంత దురదృష్టవంతుడైన ఆటగాడు సంజూ శాంసన్. ఓపెనర్‌గా సెంచరీ చేసిన ఘనత అతడిది. కానీ ఇప్పుడు 3-8 వరకు ఏ స్థానంలోనైనా మేనేజ్‌మెంట్ అతడిని పంపేందుకు వెనుకాడటం లేదు.

**కుదిరితే పదకొండో స్థానంలో కూడా ఆడిస్తారు**

ఒకవేళ అవకాశం గనుక ఉంటే.. పదకొండో స్థానంలో కూడా సంజూను బ్యాటింగ్ చేయమంటారు. ఇలా చేయడం వల్ల ఆటగాడి మనసు గాయపడుతుంది. టాపార్డర్‌లో రాణించినా డిమోట్ చేయడం ఎంతమాత్రం సరికాదు. అయినా.. ఇప్పుడు అతడికి ఇంతకంటే గొప్ప ఆప్షన్ మరొకటి లేదు.

**వికెట్ కీపర్‌గానైనా అవకాశం**

మౌనంగా అన్నీ భరిస్తూనే యాజమాన్యం చెప్పినట్లు నడుచుకోవాల్సి ఉంటుంది. అయితే, ఆసియాకప్ టోర్నీలో ఐదో స్థానంలో వచ్చి అతడు మెరుగ్గా రాణించాడు. టీ20 ప్రపంచకప్ టోర్నీలో అతడు మొదటి ప్రాధాన్య వికెట్ కీపర్‌గా ఉంటే అంతకంటే మంచి విషయం మరొకటి ఉండదు. ఐదో నంబర్‌లో సంజూ మరింత మెరుగ్గా రాణిస్తే జట్టులో అతడి స్థానానికి ఢోకా ఉండదు. కాగా ఆసియా కప్‌లో సంజూ ఏడు మ్యాచ్‌లలో కలిపి 125 కంటే తక్కువ స్ట్రైక్‌రేటు నమోదు చేశాడు. అయితే, పాకిస్తాన్‌తో ఫైనల్లో 21 బంతుల్లో 24 పరుగులు చేసి సత్తా చాటాడు. ఇదిలా ఉంటే ఆసీస్-భారత్ మధ్య తొలి టీ20 వర్షం కారణంగా రద్దై పోయింది.

## స్పోర్ట్స్

### ఆ జట్టు హెడ్ కోచ్‌గా యువరాజ్ సింగ్!?




ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు తమ కోచింగ్ స్టాఫ్‌లో సమూల మార్పులు చేసేందుకు సిద్ధమైంది. మొన్నకు మొన్న మెంటార్ జహీర్ ఖాన్‌పై వేటు వేసిన లక్నో యాజమాన్యం.. ఇప్పుడు హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్‌ను తప్పించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆండీ ఫ్లవర్ తర్వాత లక్నో ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన లాంగర్.. భారత ఆటగాళ్లతో సరైన బంధాన్ని ఏర్పరచుకోలేకపోయారని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో భారత్‌కు చెందిన మాజీ క్రికెటర్‌ను తమ హెడ్ కోచ్‌గా నియమించాలని లక్నో భావిస్తున్నట్లు సమాచారం. ఇన్‌సైడ్ స్పోర్ట్ కథనం ప్రకారం.. లక్నో ఫ్రాంచైజీ మెనెజ్‌మెంట్ తమ జట్టు ప్రధాన కోచ్‌గా భారత క్రికెట్ దిగ్గజం, మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌ను తీసుకురావాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుందంట. యువరాజ్ సింగ్‌తో ఫ్రాంచైజీ యాజమాన్యం ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. యువీ ఇప్పటివరకు ఏ ప్రొఫెషనల్ జట్టుకు హెడ్ కోచ్‌గా పనిచేయకపోయినా.. అబుదాబి టి10 లీగ్‌లో మాత్రం మెంటార్‌గా వ్యవహరించాడు. అయితే పంజాబ్‌కు చెందిన ఎంతో మంది యువ ఆటగాళ్లను మాత్రం తన అనుభవంతో యువీ తీర్చిదిద్దాడు. ప్రస్తుత భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రియాన్ష్ ఆర్య వంటి సంచలన ప్లేయర్లు యువరాజ్ శిష్యులే. ఒకవేళ యువరాజ్ నిజంగా కోచ్‌గా వస్తే లక్నో తలరాత మారినట్లే.ఇక ఇది ఇలా ఉండగా.. లక్నో సూపర్ జెయింట్స్ ఇటీవల కొన్ని కొత్త నియమాకాలు చేపట్టింది. న్యూజిలాండ్ స్టార్ కేన్ విలియమ్సన్ వ్యూహాత్మక సలహాదారుగా బౌలింగ్ కోచ్‌గా భరత్ అరుణ్, స్పిన్ బౌలింగ్ కోచ్‌గా కార్ల్ క్రోవ్ లక్నో జట్టులోకి చేరారు. కాగా గత సీజన్‌లో పంత్ సారథ్యంలోని లక్నో జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరడంలో విఫలమైంది.

### స్మృతి మంధాన పెళ్లి డేట్ ఫిక్స్!.. వరుడు ఎవరంటే?

భారత స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతోందా? అంటే అవుననే సమాధానమే ఎక్కువగా వినిపిస్తోంది. వచ్చే నెలలోనే ఈ స్టైలిష్ ఓపెనర్ వివాహ బంధంలో అడుగుపెట్టేందుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. మహిళా క్రికెట్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న స్మృతి.. ఇప్పటికే ఎన్నో రికార్డులు సాధించింది.

**భారత జట్టు ఓపెనర్‌గా**

భారత జట్టు ఓపెనర్‌గా ఇప్పటికే వన్డేల్లో 115 మ్యాచ్‌లు ఆడి.. 14 శతకాల సాయంతో 5253 పరుగులు సాధించిన స్మృతి.. ఏడు టెస్టుల్లో 629 పరుగులు చేసింది. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లో 153 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఈ లెఫ్టాండర్ బ్యాటర్.. 3982 పరుగులు సాధించింది. అంతేకాదు.. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్‌గా ఫ్రాంచైజీకి తొలి టైటిల్ అందించిన ఘనత ఆమెది.

ఆరేళ్లుగా ప్రేమ

ప్రస్తుతం వన్డే వరల్డ్‌కప్-2025తో బిజీగా ఉన్న స్మృతి మంధాన.. ఈ టోర్నీ ముగిసిన వెంటనే ఆమె పెళ్లి పనుల్లో తలమునకలు కానున్నట్లు సమాచారం. కాగా స్మృతి చాన్నాళ్లుగా.. మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్ తో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. 2019 నుంచి డేటింగ్ చేస్తున్న ఈ జంట గతేడాది తమ ఐదో వార్షికోత్సవం అంటూ రిలేషన్‌షిప్ గురించి అభిమానులతో పంచుకున్నారు.



ఇండోర్ కోడలు కాబోతోంది

ఆ తర్వాత ప్రతి వేడుకలోనూ కలిసి కనిపించారు స్మృతి- పలాష్. స్మృతితో పాటు టీమిండియా టూర్లకు కూడా వెళ్తుంటాడు పలాష్. ఇటీవల.. “స్మృతి త్వరలోనే ఇండోర్ కోడలు కాబోతోంది” అంటూ పలాష్ తమ పెళ్లి గురించి సంకేతాలు ఇచ్చాడు. కాగా 1996లో ముంబైలో జన్మించిన స్మృతి మంధాన.. తనకు రెండేళ్ల వయసు ఉన్నపుడు సాంగ్లీకి వెళ్లింది. మాధవ్‌నగర్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. మరోవైపు.. పలాష్ 1995లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ మరాఠీ కుటుంబంలో జన్మించాడు. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకున్న అతడు.. బాలీవుడ్‌లో కంపోజర్‌గా సిర్థపడ్డాడు. పలాష్ సోదరి పాలక్ ముచ్చల్ కూడా బాలీవుడ్ సింగర్. తనకు కూడా స్మృతితో మంచి అనుబంధం ఉందని పాలక్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపింది.

**పెళ్లి డేట్ ఫిక్స్!**

ఇక స్మృతి స్వస్థలం సాంగ్లీలోనే పెళ్లి జరుగనున్నట్లు తెలుస్తోంది. టైమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ తెలిపిన వివరాల ప్రకారం.. నవంబరు 20న స్మృతి- పలాష్ పెళ్లి తంతు జరుగనున్నట్లు తెలుస్తోంది.




## అనుకున్నదొక్కటి, అయినదొక్కటి.. దేవుడికి వేరే ప్లాన్స్ ఉన్నాయంటూ శిరీష్ పోస్ట్


టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌లో ఒకరైన అల్లు శిరీష్ కొత్త అడుగు వేయబోతున్నారు. ఆయన తన ప్రియురాలు నైనికాతో నిశ్చితార్థం చేసుకోబోతున్నట్టు ఇటీవల ప్రకటించడంతో మెగా అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. అయితే, ఈ వేడుకకు వాతావరణం ఆటంకం కలిగించింది. దీంతో అల్లు శిరీష్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ షేర్ చేస్తూ .."చలికాలంలో అవుట్‌డోర్ నిశ్చితార్థం ప్లాన్ చేశాను కానీ వాతావరణం, దేవుడికి వేరే ప్లాన్స్ ఉన్నాయ్" అని రాశారు. వర్షంలో డెకరేషన్ వర్క్ జరుగుతున్న ఫోటోను షేర్ చేయడంతో ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అక్టోబర్ 31న హైదరాబాద్‌లోని తమ సొంతింట్లోనే నిశ్చితార్థం ప్లాన్ చేశారు.. మొదట అవుట్‌డోర్‌లో, గ్రాండ్‌గా డెకరేషన్ చేసి, వెన్నెల వెలుతురులో స్టేజ్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేశారు. కానీ తుఫాన్ ప్రభావంతో నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆ ఏర్పాట్లు తాత్కాలికంగా నిలిచిపోయాయి. వాతావరణం మెరుగుపడితే ఔట్‌డోర్‌లోనే వేడుక నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, వర్షం కొనసాగితే సింపుల్‌గా ఇంట్లోనే కుటుంబ సభ్యుల మధ్య నిశ్చితార్థం జరగనుందని సమాచారం. ఈ వేడుకకు కేవలం అల్లు అర్జున్, స్నేహా రెడ్డి కుటుంబం, అలాగే నైనికా కుటుంబ సభ్యులు మాత్రమే హాజరుకానున్నారు. అల్లు శిరీష్ ఇటీవల నైనికా పేరును ప్రకటించినా, ఆమె ఫేస్‌ను రివీల్ చేయలేదు. అయితే దీపావళి సందర్భంగా జరిగిన కుటుంబ వేడుక ఫోటోల్లో అల్లు అర్జున్ భార్య స్నేహా అనుకోకుండా నైనికా ఫేస్ రివీల్ చేయడంతో సోషల్ మీడియాలో ఆమె ఫోటోలు వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకొని స్నేహా రెడ్డి ఆ తర్వాత ఫొటో డిలీట్ చేసినప్పటికీ అప్పటికే కొందరు స్క్రీన్ షాట్ తీసి నెట్టింట వైరల్ చేశారు. జంట ముచ్చటగా ఉందని చాలా మంది కామెంట్స్ చేశారు.

## నన్ను చూసి నేనే గర్వపడుతున్నా..



ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి అతి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న వారిలో అనుపమ పరమేశ్వరన్ ఒకరు. ప్రజెంట్ ఈ బ్యూటీ లేడీ ఓరియెంటెండ్ చిత్రాలతో పాటు పలు క్రేజీయెస్ట్ ప్రాజెక్టులు ఒప్పుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా వచ్చిన 'బైసన్' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇందులో అనుపమ పాత్ర తక్కువగానే ఉన్నప్పటికీ సినిమా హిట్‌లో కీలకంగా మారింది. దీంతో అనుపమపై ప్రశంసలు కురిపిస్తున్నారు ప్రేక్షకులు. ఇందులో భాగంగానే తాజాగా సినిమా సక్సెస్ ఈవెంట్‌లో పాల్గొని కెరీర్ స్టార్టింగ్‌లో ఎదుర్కొన్న విమర్శల గురించి చెప్పుకొచ్చింది. 'నా సినిమా కెరీర్ స్టార్టింగ్‌లో ఎన్నో ట్రోల్స్ ఎదురుకొన్నాను. ముఖ్యంగా నా మొదటి చిత్రం 'ప్రేమమ్' తర్వాత నాపై వచ్చిన నెగిటివిటీకి చాలా భయపడ్డాను.


# మాస్ నిర్ణయానికి థాంక్స్ చెప్పాలి



ఈ మధ్య బడ్జెట్ తో సంబంధం లేకుండా అవకాశం ఉంటే చాలు టికెట్ రేట్లు పెంచుకోవడాన్ని నిర్మాతలు బాగా వాడుకుంటున్నారు. అయితే దీనివల్ల లాభం కన్నా నష్టాలు పొందిన వాళ్లే ఎక్కువ. ధరలు అధికంగా ఉన్న కారణంగా యావరేజ్ లు ఫ్లాప్ కావడం, ఫ్లాపులకు డిజాస్టర్ ముద్ర పడటం పరిపాటిగా మారింది. మిరాయ్ కు ఎలాంటి పెంపు లేకుండా రెగ్యులర్ ప్రైసింగ్ పెట్టినా సరే నూటా యాభై కోట్ల గ్రాస్ దాటేసి వావ్ అనిపించింది. కేవలం రేట్ల కారణంగా హిట్ 3 ది థర్డ్ కేస్, తండేల్ లాంటివి తమ పూర్తి పొటెన్షియాలిటీని వాడుకోలేకపోయాయి. ఇక మాస్ జాతరకు కూడా ఇలాగే చేస్తారేమో అనుకున్నారందరూ. కానీ సితార ఎంటర్ టైన్మెంట్స్ పెంపుకు వెళ్ళలేదు. హైదరాబాద్ లో ఎలాగూ అనుమతిలో ఉన్న గరిష్ట ధర సరిపోతుంది కాబట్టి ఇబ్బంది లేదు. మల్టీప్లెక్సులు 295 రూపాయల దాకా పెట్టుకోవచ్చు. ఎటొచ్చి ఏపీలో ఇది 177 రూపాయలే ఉండటం వల్ల ప్రతిసారి పెంపు కొరక తప్పడం లేదు. కానీ మాస్ జాతరకు అలాంటి రిస్క్ చేయలేదు. విజయవాడ తదితర నగరాల్లో ఓపెన్ చేసిన ప్రీమియర్ షోల బుకింగ్స్ చూస్తే మాములు రేట్లే ఉన్నాయి. అంటే మల్టీప్లెక్స్ లో తెలంగాణలో కంటే వంద తక్కువ ధరలో సినిమా చూసే అవకాశం దక్కడమే కాదు సింగల్ స్క్రీన్‌లో 105 రూపాయల బాల్కనీతో ఎక్కువ శాతం చూసే ఛాన్స్ దక్కింది. నిజానికి మాస్ జాతరకు బడ్జెట్ తక్కువేం కాలేదు. యాక్షన్ బ్యాక్ డ్రాప్ కాబట్టి గట్టిగా ఖర్చు పెట్టారు. యాక్షన్ ఎపిసోడ్లు, క్యాస్టింగ్ కోసం పెద్ద ఎత్తున వ్యయం చేశారు. పైగా క్యాస్టింగ్ కోసం కూడా జేబు తడిసె రేంజ్ లో పారితోషికాలు ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇవన్నీ చూసుకుంటే పెంపు ఈజీగా అడిగి ఉండొచ్చు. కానీ నిర్మాత నాగవంశీ అటువైపు మొగ్గు చూపించలేదు. డిస్ట్రిబ్యూషన్ చేసిన డబ్బింగ్ మూవీ వార్ 2కి తీసుకున్న హైక్స్ ని మాస్ జాతరకు వద్దనుకున్నారు. అంటే ఎక్కువ శాతం ఆడియన్స్ కి రీచ్ అవ్వాలనే ఉద్దేశంతోనే. ఇలాంటి నిర్ణయం తీసుకున్నందుకు రవితేజ ఫ్యాన్స్ థాంక్స్ చెప్పడం ఎంతైనా సబబే.

## పా.రంజిత్ కొత్త ప్రయత్నం.. కీలక పాత్రలో అక్కినేని కోడలు

కోలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ పా. రంజిత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సామాజిక అంశాలు, దళితుల పోరాటాలు, అణగారిన వర్గాల అన్యాయాలను బలమైన కథలుగా మలచడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అంబేద్కర్ భావజాలాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజల్లో చైతన్యం రగిలించే చిత్రాలను తెరకెక్కిస్తూ వస్తున్న ఈ దర్శకుడు, ఇప్పుడు కొత్త ప్రాజెక్ట్‌తో మళ్లీ వార్తల్లో నిలిచారు. తాజా సమాచారం ప్రకారం, పా. రంజిత్ దర్శకత్వంలో అక్కినేని కోడలు శోభిత ధూళిపాళ నటించబోతున్నారట. గతేడాది విక్రమ్‌తో 'తంగలాన్' అనే సినిమా తెరకెక్కించిన రంజిత్, ఇప్పుడు కాస్త గ్యాప్ తీసుకుని తన తదుపరి సినిమాపై ఫోకస్ చేస్తున్నారు. ఇంకా అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ సినిమా సైన్స్ ఫిక్షన్ పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతుందని టాక్ వినిపిస్తోంది. సినిమాకు తాత్కాలికంగా 'వెట్టువం' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు సమాచారం. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సమ్మర్ రిలీజ్ లక్ష్యంగా షూటింగ్ చేస్తున్నారు. ఇటీవలే సినిమా యూనిట్, ప్రధాన తారాగణంతో కలిసి ఓ భారీ వరద సీక్వెన్స్ చిత్రీకరించినట్లు తమిళ వర్గాలు వెల్లడించాయి. ఇందులో 'అట్టకత్తి' ఫేమ్ దినేష్ హీరోగా నటిస్తుండగా, ఆయనకు జోడీగా శోభిత ధూళిపాళ కనిపించనుందని సమాచారం. నాగ చైతన్యను గత సంవత్సరం డిసెంబర్‌లో వివాహం చేసుకున్న తర్వాత శోభిత ఇప్పటివరకు కొత్త ప్రాజెక్ట్ ఏదీ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఆమె అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఓ వెబ్ సిరీస్ చేస్తోందని, అలాగే ఒక సినిమా షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నారని తెలిసింది. మరోవైపు, ఈ సినిమాలో ఆర్య నెగటివ్ రోల్ చేస్తున్నారని తమిళ మీడియా రిపోర్ట్స్ చెబుతున్నాయి. పా. రంజిత్ దర్శకత్వంలో ఆర్య ఇంతకుముందు నటించిన 'సార్పట్టా పరంబరై' ఓటీటీలో ఘనవిజయం సాధించింది. దానికి సీక్వెల్‌గా 'సార్పట్టా 2' చేయాలని భావిస్తున్నా, అంతకంటే ముందుగా రంజిత్ కొత్త ప్రాజెక్ట్ 'వెట్టువం' లో ఆర్యకు విలన్ రోల్ ఇచ్చారని టాక్. పా. రంజిత్–శోభిత ధూళిపాళ–ఆర్య కాంబినేషన్‌లో వస్తోన్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. అయితే ఇందులో నిజమెంత అనేది తెలుసుకోవాలంటే, అధికారిక ప్రకటన వచ్చే వరకూ వేచి చూడాల్సిందే.





## యష్ 'టాక్సిక్' వచ్చేది అప్పుడే.. రూమర్స్‌పై చిత్రబృందం క్లారిటీ.!

యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19 2026లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియార అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com